


# అక్షర విజేత

తెలుగు జాతీయ దినపత్రిక

నిజం నిర్భయం నిష్పక్షం

## తెలంగాణ

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com


సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.

సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ గురువారం 27, మార్చి 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-



# సభలో కమీషన్లపై రచ్చ



## కెటిఆర్-భట్టి ఢీ అంటే ఢీ

- 30శాతం కమీషన్‌లు అంటూ కెటిఆర్ ప్రస్తావన
- తీసుకున్నట్లు నిరూపించాలంటూ భట్టి సవాల్
- మీ సభ్యులే అంటున్నారంటూ కౌంటర్
- కెటిఆర్ క్షమాపణ చెప్పాలన్న కాంగ్రెస్ సభ్యులు
- కెటిఆర్ వాఖ్యాలను రికార్డ్ ల నుంచి తొలగింపు
- బిఆర్ఎస్ నేతలు ఒళ్లు దగ్గర పెట్టుకోవాలన్న డిప్యూటీ సిఎం
- అభ్యంతరం వ్యక్తం చేసిన కెటిఆర్
- మైక్ తనకు ఇవ్వాలని బిఆర్ఎస్ నేత డిమాండ్
- తిరస్కరించిన స్పీకర్- సభ నుంచి బిఆర్ఎస్ వాకౌట్

వివరాలు 2లో..



# గచ్చిబౌలి భూమిలో గుంటనక్కలున్నాయి

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

అక్షర విజేత, హైదరాబాద్:

గచ్చిబౌలిలో ఉన్న 400 ఎకరాల భూమిని దాదాపు పాతిక సంవత్సరాల క్రితం బిల్లారావు అనే ప్రైవేటు వ్యక్తికి, ఆయన సంస్థకు నాటి ప్రభుత్వం ఆ భూమిని కేటాయించిందని, అప్పటి నుంచి హెచ్‌సీయూ వద్ద ఆ భూమి లేదని ముఖ్యమంత్రి తెలిపారు. 2006లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ భూకేటాయింపు లను రద్దు చేసిందని ఆయన వెల్లడించారు. అప్పటి నుంచి ఈ వ్యవహారం కోర్టు పరిధిలో ఉందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో ఆ భూమిని దక్కించుకునే ప్రయత్నాలు చేయలేదని, తాము అధికారంలోకి వచ్చాక సుప్రీంకోర్టుకు వెళ్లి



ఆ భూమిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

-మిగతా 2లో

# యాదగిరి నరసన్న ఆలయంలో హుండీ లెక్కింపు



వివరాలు 2లో..



# కుప్పకూలిన భవనం... ఏడుగురు సజీవ సమాధి

- భద్రాచలంలో దారుణ ఘటన
- శిథిలాల కింద చిక్కుకున్న మరికొంత మంది
- కాపాడండి అనే ఆర్తనాథాలు
- సహాయక చర్యలు చేపట్టిన డిజాస్టర్ మేనేజ్‌మెంట్

వివరాలు 2లో..

# రైతు అనుకుంటే ప్రభుత్వాలను గద్దె నెక్కించగలరు గద్దె దించగలరు



- స్వామినాథన్ సిఫార్సుల ప్రకారం మద్దతు ధర ఇవ్వాలి
- జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ అల్దాస్ జానయ్య
- రెండవ రోజు కొనసాగిన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మూడవ మహాసభలు

వివరాలు 7లో..

# సరూర్‌నగర్ అప్సర హత్య కేసులో సంచలన తీర్పు

పూజారి సాయి కృష్ణకు జీవిత ఖైదు...
మరో ఏడేళ్లు జైలు శిక్ష

వివరాలు 5లో..





# రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందించడమే లక్ష్యం



- బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్...
- వేములవాడ, సిరిసిల్లలోని పలు కాలనీలలో బీసీ కమిషన్ చైర్మన్, సభ్యుల పర్యటన

వివరాలు 10లో..

# చౌటుప్పల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం



13 మంది కి గాయాలు, డ్రైవర్ పరిస్థితి ఆందోళనకరం, చికిత్స కోసం హైదరాబాదుకు తరలింపు

కంటైనర్ వాహనాని వెనక నుండి డికొన్న రెండు ప్రైవేట్ ట్రావెల్ బస్సులు

వివరాలు 2లో..

# సభలో కమీషన్లపై రచ్చ

అక్షర విజేత, హైదరాబాద్:

రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్టర్లు చేపట్టిన పనుల్లో 30 శాతం కమీషన్లు తీసుకుంటున్నారంటూ ప్రభుత్వంపై కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ లో ఉన్న నేతలే అసెంబ్లీలో ఆ విషయంపై బహిరంగంగా చర్చించుకుంటున్నారని సభలో ప్రస్తావించారు. ఈ వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అగ్గిమీద గుగ్గిలం అయ్యారు.. అలాగే ఒక్కసారిగాకాంగ్రెస్ సభ్యులు లేచి కెటిఆర్ క్షమాపణ చెప్పాలంటూ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ సభ్యులకు వ్యతిరేకంగా సభలో నినాదాలు చేశారు. దీంతో అసెంబ్లీలో గందరగోళ పరిస్థితి ఏర్పడింది.మాజీమంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. మంత్రులు ఎందుకు ఎగ్జైట్ అవుతారు.. మంత్రులకు సంయమనం ఉండాలి అన్నారు. మేము అడుగుతాం.. ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఇవ్వలేదని అంటాం.. ఇక, 30 శాతం కమిషన్ అని వాళ్ళ ఎమ్మెల్యేలు అంటున్నారని కేటీఆర్ అన్నారు. దీనిపై భట్టి మాట్లాడుతూ, మీ లాగా విలువలు లేని రాజకీయాలు చేయడం లేదని అన్నారు.. బిఆర్ఎస్ సభ్యులు ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడు అంటూ మండిపడ్డారు. దోచుకున్న ది నువ్వు.. రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసింది మీరు.. మాపై నిందలు వేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 30 శాతం కమిషన్ అని అడ్డగోలుగా మాట్లాడితే ఎలా. కేటీఆర్ తక్షణమే క్షమాపణ చెప్పాలని భట్టి డిమాండ్ చేశారు. దమ్ముంటే తాను కమీషన్ లు తీసుకున్నట్లు నిరూపించాలని డిమాండ్ చేశారు.

అందుకు కెటిఆర్ నిరాకరిచడంతో ఆ వ్యాఖ్యాలను రికార్డ్స్ నుంచి తొలగిస్తున్నట్లు స్పీకర్ ప్రసాద్ కుమార్ ప్రకటించారు. ఇక భట్టి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, ఇక, కేటీఆర్ డెమోక్రసీ అంటున్నారని,.. పద్ధతిగా ఉంటారని అనుకున్నామన్నారు. అయితే ఆయన ఇష్టం వచ్చినట్లు ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం పద్ధతి కాదని భట్టి హితవు పలికారు. వాస్తవంగా చర్చ




జరగకుండా సభను తప్పుదోవ పట్టిస్తున్నారని ఫైర్ అయ్యారు%ొ%. బీఆర్ఎస్ )లా తాము బరితెగించి రాజకీయాలు చేయడం లేదని మాటల తూటాలతో విరుచుకుపడ్డారు. రాష్ట్రాన్ని పదేళ్ల పాటు పాలించి అడ్డగోలుగా దోచుకున్నారని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ నాయకులు ఇకనైనా ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే భట్టి వ్యాఖ్యలపై కేటీఆర్, బీఆర్ఎస్ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. సభలో మాట్లాడేందుకు మైక్ ఇవ్వాలని స్పీకర్ కోరగా అందుకు ఆయన నిరాకరించారు. దీంతో బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేసి అసెంబ్లీ ప్రాంగణంలో నిరసనకు

## గచ్చిబౌలి భూమిలో గుంటనక్కలున్నాయి

ప్రస్తుతం ఆ భూమిని రాష్ట్ర అభివృద్ధి కోసం వినియోగిస్తున్నామని వెల్లడించారు. అభివృద్ధికి కేటాయించిన భూమిలో రిజర్వ్ ఫారెస్ట్ ఉన్నట్లు, అందులో జీవరాశులు ఉన్నట్లు రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. అక్కడ పులులు, సింహాలేమీ లేవని, కొన్ని గుంటనక్కలు ఆ భూమి చుట్టూ చేరి రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు. ఆ భూమిని అభివృద్ధి కోసమే వినియోగిస్తామని స్పష్టం చేశారు.

**ఉప ఎన్నికలు రాబోవు**

తెలంగాణలో ఉప ఎన్నికలు వస్తాయని కొందరు ప్రచారం చేస్తున్నారని, కానీ అలాంటిదేమీ ఉండదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజాప్రతినిధులెవరికీ ఉప ఎన్నికలు వస్తాయనే ఆందోళన అవసరం లేదని తెలిపారు. ఇలాంటి అంశాల మీద దృష్టి సారించకుండా ప్రజా సమస్యలపై పని చేయాలని హితవు పలికారు. తాను రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి సారించానని ముఖ్యమంత్రి అన్నారు. ఎమ్మెల్యేలు పార్టీ మారిన అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని, తాము అన్నింటికీ సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

## కుప్పకూలిన భవనం... ఏడుగురు సజీవ సమాధి



అక్షర విజేత, భద్రాచలం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్మాణంలో ఉన్న భవనం కుప్పకూలింది. బుధవారం మధ్యాహ్నం జరిగిన ఘటనతో పవిత్ర పుణ్యక్షేత్రమైన భద్రాచలంలో విషాదం నెలకొంది. నిర్మాణంలో ఉన్న బిల్డింగ్ కుప్ప కూలడంతో ఏడుగురు చనిపోయినట్టు తెలుస్తోంది. పంచాయతీ కార్యాలయం సమీపంలో ఉన్న ఈ భవనం నిర్మాణంలో ఉండగా మధ్యాహ్నం ఒక్కసారిగా నేలమట్టమైంది. శిథిలాల కింద మరికొందరు ఉన్నట్టు సమాచారం. కాపాడండి, రక్షించండి అనే ఆర్తనాథాలతో ఆ ప్రాంతం మారుమోగింది. దీంతో అక్కడికి చేరుకున్న స్థానికులు కాపాడేందుకు ప్రయత్నిస్తున్నారు. సమాచారం అందుకున్న డిజాస్టర్ టీమ్ వెంటనే సహాయక చర్యలు చేపట్టింది. మృతుల సంఖ్య మరింత పెరగనున్నట్టు తెలుస్తోంది.

# యాదగిరి నరసన్న ఆలయంలో హుండీ లెక్కింపు

**రూ. 4కోట్ల 43లక్షల 4వేల 995 ల నగదు**
**296 గ్రాముల బంగారం,13 కిలోల వెండి**
**ఆలయ ఈఓ భాస్కర్ రావు వెల్లడి**





అక్షర విజేత, హైదరాబాద్:

పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం హుండీ ఆదాయం కొండ క్రింద శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత మండపం లో రెండు హాల్లో ఉదయం 7 గంటల నుండి ఆలయ అధికారులు దేవస్థానం సిబ్బంది బుధవారం 65 రోజుల హుండీ ఆదాయం లెక్కించారు. రూ. 4కోట్ల 43లక్షల 4వేల 995 ల నగదు ఆలయానికి చేకూరినట్టు ఆలయ కార్యనిర్వాదికారి భాస్కర్ రావు తెలియజేశారు.. 296 గ్రాముల బంగారం,13 కిలోల వెండి సైతం లభించినట్టు అన్నారు... ఇతర దేశాల నుంచి కూడా నగదు సైతం హుండీ లెక్కింపులో ఆలయానికి వచ్చిందని వెల్లడించారు. బుధవారం ఒక్కరోజు హుండీ ఆదాయం రూ. 27,24,822 లు వచ్చినట్లు ఆలయ ఈఓ భాస్కర్ రావు తెలుపారు. ఆలయ అనువంశిక ధర్మకర నరసింహ మూర్తి,ఆలయ అధికారులు, ఆలయ సిబ్బంది, ఎస్పీఎఫ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబముకు ఐదు లక్షల ఆర్థిక సహాయ అందజేత



అక్షర విజేత ఇల్లంతకుంట:

మండల కేంద్రంలో గత కొద్దిరోజుల క్రితం విద్యుత్ ఘాతంతో మరణించిన రేపాక గ్రామానికి చెందిన మొగులోజీ రంగయ్య, కుటుంబికులకు సెస్ సంస్థ నుండి పరిహారంగా సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డి పరిహారముగా ఐదు లక్షల రూపాయల చెక్కును బుధవారం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భముగా సెస్ డైరెక్టర్ మాట్లాడుతూ ఇల్లంతకుంట మండలం రేపాక గ్రామానికి చెందిన మొగిలోజీ రంగయ్య విద్యుత్ ఘాతంతో మరణించడం చాలా బాధాకరమన్నారు. ఇకముందు ఇలాంటి ప్రమాదాలు జరగకుండా వినియోగదారులు తగు జాగ్రత్తలు పాటించాలని, విద్యుత్ మోటార్లు, పరికరాలు వాడే ముందు తన సంబంధించిన ముందు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ ఏఈ నగేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ లో ఘోర రోడ్డు ప్రమాదం

**13 మంది కి గాయాలు,**
**డ్రైవర్ పరిస్థితి ఆందోళనకరం,చికిత్స కోసం హైదరాబాదుకు తరలింపు**
**కంటైనర్ వాహనాన్ని వెనక నుండి డికొన్న రెండు ప్రైవేట్ ట్రావెల్ బస్సులు**

అక్షర విజేత, చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని ధర్మాజీగూడెం గ్రామ సమీపంలో ఎపిటోమ్ వెంచర్ ఎదురుగా 65వ నెంబర్ జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. విజయవాడ వైపు నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న రెండు ఆరెంజ్ ట్రావెల్ బస్సులు ధర్మోజి గూడెం గ్రామ సమీపంలో ముందు వెళ్తున్న కంటైనర్ వాహనం అనుకోకుండా నెమ్మది కావడంతో వెనుక నుంచి వచ్చిన ట్రావెల్ బస్సు కంటైనర్ ను వెనక నుండి ఢీ కొట్టింది. దాని వెనకాలే వచ్చిన మరో ట్రావెల్ బస్సు ముందు ఢీకొన్న ట్రావెల్ బస్సును వెనక నుండి ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ దుర్ఘటనలో బస్సుల్లో ఉన్న 13 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం విషయం



తెలిసిన వెంటనే చౌటుప్పల్ ఏసిపి పటోళ్ల మధుసూదన్ రెడ్డి తో పాటు ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్, ఎస్సైలు, సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదంలో గాయపడిన వారిని రక్షించారు. ఇన్స్పెక్టర్ మన్మధకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆరెంజ్ ట్రావెల్ బస్సు, సాయి కృష్ణ ట్రావెల్ బస్సు రెండు విజయవాడ, ఒరిస్సా ప్రాంతాల నుంచి హైదరాబాద్ కు వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రయాణికులతో అర్ధరాత్రి పూట బయలుదేరాయి. రెండు ట్రావెల్ బస్సులు ఒకదాని వెనకాల ఒకటి వస్తూ చౌటుప్పల్ మండలంలోని ధర్మాజీగూడెం గ్రామ సమీపంలోకి రాగానే రోడ్డు ప్రమాదానికి గురయ్యాయి. ఈ ప్రమాదంలో రెండు బస్సుల్లో ఉన్న 13 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద సమాచారం అందుకున్న చౌటుప్పల్ పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. రక్తమోడుతూ...హాహాకారాలు చేస్తున్న క్షతగాత్రులను పోలీసులు కాపాడి ప్రాథమిక చికిత్సల నిమిత్తం ప్రత్యేక అంబులెన్సు వాహనాల్లో చౌటుప్పల్ లోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ట్రావెల్ బస్సు క్యాబిన్ లో చిక్కుకుని ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టడుతున్న బస్సు డ్రైవర్ కేతా శివనారాయణ (25)ను మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం హుటాహుటిన హైదరాబాద్ కు తరలించారు. మిగతా క్షతగాత్రులను చౌటుప్పల్ ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి తీసుకొచ్చి ప్రాథమిక చికిత్సల అనంతరం హైదరాబాద్ లోని వివిధ ఆసుపత్రులకు తరలించారు.

**గాయపడిన క్షతగాత్రుల వివరాలు**

చౌటుప్పల్ మండలంలోని ధర్మోజీగూడెం గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన 13 మంది క్షతగాత్రుల వివరాలను పోలీసులు వెల్లడించారు. గాయపడిన వారిలో రాజమండ్రి కి చెందిన ముప్పరాజు మణికంఠ (30), ఒడిస్సా రాష్ట్రం మల్కన్ గిరికి చెందిన సుజిత్ కుమార్ (52), తూర్పుగోదావరి జిల్లా, నల్లచెర్లకు చెందిన శ్రీపాద విజయ్ (28), పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం కు చెందిన పోలుకొండ అనూష (24), ఒరిస్సా రాష్ట్రం మల్కన్ గిరి కి చెందిన విశ్వనాథ్ మడి (25), బిదాన్ సుతార్ (52), సుధా జగన్నాథ్ (31), హైదరాబాదు లోని ఈసీఐఎల్ కు చెందిన బిపిన్ నాయుడు (39), హైదరాబాద్ నిజాంపేట్ లోని ప్రగతినగత్ కు చెందిన రాయపురెడ్డి వీరవాణి (35), పశ్చిమగోదావరి జిల్లా దేవరపల్లి మండలం గౌరీపట్నం నకు చెందిన వోలేటి మౌనిక (27), తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి పరిధి ధవలేశ్వరం నకు చెందిన కాట్రగడ్డ సాయి చైతన్య (30), పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లి మండలం బాలాజీ నగర్ కు చెందిన గడ్డం కిషోర్ (33), తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి కి చెందిన కేతా శివన్నారాయణ (25)లు ఉన్నట్టు పోలీసులు వెల్లడించారు. చౌటుప్పల్ ఏసిపి పటోళ్ల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు స్థానిక పోలీస్ ఇన్స్పెక్టర్ మన్మధకుమార్ తెలిపారు.



## ఆస్తి పన్నుపై వన్ టైమ్ సెటిల్‌మెంట్ ఓటిఎస్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

అక్షర విజేత సిద్ధిపేట



2024-25 ఆర్థిక సంవత్సరం వరకు రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థలలో వన్ టైమ్ సెటిల్‌మెంట్ వోటిఎస్ క్రింద ఆస్తి పన్ను బకాయి వడ్డీ పై 90% రాయితీని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించటం జరిగిందని కమిషనర్ అశ్రిత్ కుమార్ తెలిపారు. కావునా సిద్ధిపేట పట్టణ ప్రజలు అంతా కూడా ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటికే 80 శాతం పన్ను వసూలు చేయటం జరిగిందని 31 తారీకు -03 నేల -2025 వరకు 100 శాతం పన్ను చేయుటకు పట్టణ ప్రజలు సైతం సహకరిస్తూ సకాలంలో పురపాలక సిబ్బందికి పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. మరియు పట్టణంలోని వాణిజ్య వ్యాపారస్తులు సైతం ట్రేడ్ లైసెన్స్ రుసుము సకాలంలో చెల్లించాలన్నారు.

## మొక్కజొన్న పంటను సందర్శించిన జిల్లా వ్యవసాయ అధికారి రాధిక



అక్షర విజేత గజ్వేల్:

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలోని నరసన్నపేట గ్రామంలో సాగు చేస్తున్న మొక్కజొన్న పంటను జిల్లా వ్యవసాయ అధికారి రాధిక సందర్శించారు. ఈ సందర్భంగా రాధిక మాట్లాడుతూ జాతీయ ఆహార భద్రత మిషన్లో భాగంగా రైతులకు సబ్సిడీపై మొక్కజొన్న విత్తనాలు, పిఎస్ బి మరియు ట్రైకోడెర్మా విరిడిను పంపిణీ చేయడం జరిగిందని రైతులు యాసంగిలో నీరు ఉంటే పత్తి పంట తీసిన తర్వాత మొక్కజొన్న పండించినట్లయితే పంట మార్పిడి జరిగి చీడపీడల ఉధృతి తగ్గుతుందని, అలాగే ఒక ఎకరం వరి పండించే నీటితో 5 ఎకరాలు మొక్కజొన్న పండించ వచ్చని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి వసంతరావు మాట్లాడుతూ ఈ ఏసంగి మండలంలోని మొక్కజొన్న 780 ఎకరాల విస్తీర్ణంలో సాగు చేయడం జరిగిందనీ గత సంవత్సరంలో పోలిస్తే మండలంలో మొక్కజొన్న విస్తీర్ణం పెరిగిందని తెలిపారు. ఈ వ్యవసాయ విస్తీర్ణ అధికారి విష్ణు మరియు రైతులు సత్యనారాయణ, మహిపాల్ రెడ్డి, బాలమల్లు మరియు మహేందర్ రెడ్డి లు పాల్గొన్నారు.

## కారుణ్య నియామకాల్లో భాగంగా ప్రభుత్వ ఉద్యోగ పత్రం అందజేత



అక్షర విజేత సిద్ధిపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం కారుణ్య నియామకాల్లో భాగంగా 8 నెలల క్రితం అనారోగ్యంతో చనిపోయిన హెడ్ కానిస్టేబుల్ సయ్యద్ సలీముద్దీన్, కుమారునికి జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగ నియామక పత్రాన్ని అందజేసిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం కారుణ్య నియామకాల్లో భాగంగా 8 నెలల క్రితం అనారోగ్యంతో చనిపోయిన హెడ్ కానిస్టేబుల్ సయ్యద్ సలీముద్దీన్, కుమారుడు సయ్యద్ సోహెల్ పాషా కు జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగ నియామక పత్రాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు. విధి నిర్వహణ లో మరణించిన పోలీసు కుటుంబాలకు విడతలవా రీగా కారుణ్య నియామకాలలో ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. నీతి నిజాయితీగా ఉద్యోగాలు చేస్తూ డిపార్ట్మెంట్ కు మంచి పేరు తీసుకుని రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏ సీ పీ మధు, ఏఓ యాదమ్మ, సూపరిండెంట్ ఫయాజుద్దీన్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 10 మందికి రూ.10,500/- వేల జరిమానా

అక్షర విజేత గజ్వేల్:

గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, మరియు ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా 10, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా బుధవారం రోజు గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రియాంక, ముందు హాజరుపరచగా విచారణ చేసి 10 మందికి10,500 వేల రూపాయల జరిమాన విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడంజరుగుతుందన్నారు.

# గుండె స్పందన అగినప్పుడు చేసే అత్యవసర చికిత్స (కార్డియోపల్మనరీరిససిటేషన్)సి.పి.ఆర్‌పై అవగాహన



### డబ్బు నిర్వహణ, అవసరమైన ఆర్థిక అంశాలు

అక్షరవిజేత, రాయికల్:

తోటి వ్యక్తులకు ఆకస్మికంగాగుండెపోటు, రోడ్డుపైప్రమాదాలు సంభవించినప్పుడు తమ వంతు బాధ్యతగా వారి ప్రాణాలను కాపాడి ప్రాణదాతలు కావాలని కరీంనగర్ ప్రతిమ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సూర్య అన్నారు. రాయికల్ పట్టణ కేంద్రంలో శ్రీ శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ భవనంలో జీఎంఆర్, వరలక్ష్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హెల్త్ నర్సింగ్ కోర్స్, టైలరింగ్ ,ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ కోర్సుల్లో శిక్షణ పొందుతున్న యువతీ యువకులకు ప్రతిమ ఫౌండేషన్ సహకారంతో గుండె స్పందన ఆగిపోతే చేసే చికిత్సపై( సి పి ఆర్) అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సూర్య మాట్లాడుతూ రోడ్డుపై వాహనాలు నడిపే క్రమంలో అనేక ప్రమాదాలు జరుగుతాయి కాబట్టి వాహనదారులు ప్రమాదం జరిగిన వెంటనే బాధ్యతగా 108 అంబులెన్స్ కి సమాచారం ఇవ్వాలని సకాలంలో దగ్గరలోని హాస్పిటల్ కు తరలించి వారి ప్రాణాలను కాపాడాలని కోరారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తులకుగాని, ఎవరికైనాఅకస్మాత్తుగా గుండెపోటు వచ్చినప్పుడు ప్రథమ చికిత్సగా ప్రతి ఒక్కరికి సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండాలన్నారు. వృత్తి విద్య కోర్సుల్లో శిక్షణ పొందిన వారికి ఉపాధి కల్పించే ఉద్దేశంతో బ్యాంకులు తక్కువ వడ్డీకే రుణాలను అందిస్తాయని జిల్లా లీడ్ బ్యాంకు ఎఫ్ ఎల్ సి మధుసూదన్ అన్నారు. వృత్తి విద్య కోర్సుల్లో శిక్షణ పొందుతున్న యువతి ,యువకులకు ఉపాధి రంగాల్లో "డబ్బు నిర్వహణ అవసరమైన వివిధ ఆర్థిక అంశాల పథకాల" ద్వారా బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పీ.ఎం విశ్వకర్మ, ముద్ర పి.ఎం.ఈ.జీ.పి, పి.ఎం.జీవన్ జ్యోతి, రాజీవ్ యువవికాస్, జనసురక్ష వంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.ఎం.ఆర్. ప్రోగ్రాం ఆఫీసర్ మహేష్ మరియుసిబ్బంది నాగేందర్, ప్రమోద్, ప్రతిమఫౌండేషన్ ఆర్గనైజర్ రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిది నిరుపేదల సహాయ నిది

- నిరుపేదలకు సంక్షేమం, ఆరోగ్యంనకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట
- కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుండి నిరుపేదల ఆరోగ్యం నకు సంక్షేమనకు
- సీఎంఆర్ఎఫ్,ఎల్‌వోసి ద్వారా భారీగా నిధులు మంజూరు చేసింది
- భాధితిలకు సిఎంఆర్ఫ్ చెక్కును పంపిణి చేసిన సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ

అక్షర విజేత సిద్ధిపేట



బుధవారం రోజు కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల గ్రామానికి చెందిన పిట్ల బాలలక్ష్మి కి. వైద్య ఆరోగ్య ఖర్చుల కోసం 60,000 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆమె భర్త పెద్ద నారాయణ కు అందజేసిన సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ. ఈ సందర్భంగా హరి కృష్ణ మాట్లాడుతూ అనారోగ్యం తో భాధపడుతున్న భాదితుల కు సకాలంలో ఇంచార్జి మంత్రి కొండాసురేఖ సహకారం తో సీఎంఆర్ ఫ్ చెక్కులు మంజూరు చేసి వారి కుటుంబాలకు కు సకాలంలో చెక్కులు అందించి వారి కటుంబాలకు భరోసా కల్పించి వారి కుటుంబాలని ఆదుకొంటున్నామని తెలిపారు.
కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల కోసం పని చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం ఎర్పిడిన నుండి పేదల సంక్షేమ%శీ% ఆరోగ్యం కోసం సీఎంఆర్ఎఫ్ ద్వారా ఎల్ ఓ సి ద్వారా 930కోట్ల రూపాయలు మంజూరు చేసిందని తెలిపారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు,అర్బన్ మండల అధ్యక్షులు కొలిమి బిక్షపతి,,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాహబ్,చిన్న,ఎగ్గ రాజు పాల్గొన్నారు.

# గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు

విద్యార్థి దిశ చాలా కీలకం
సమయాన్ని వృధా చేయవద్దు సమయం చాలా విలువైంది
చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు
గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా



అక్షర విజేత గజ్వేల్ :

ప్రజ్ఞాపూర్ లోని సురభి దయాకర్ ఫార్మా కాలేజ్ విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి,షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్ ఇవిటీజింగ్,పోక్సో,షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది,మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి మరియు చదువుకునే సమయంలో చెడు అలవాట్లకు బానిసలు కావద్దని సూచించారు. విద్యార్థి దిశ చాలా కీలకం ఈ సమయం పోతే మళ్ళీ తిరిగి రాదు సమయం యొక్క విలువ తెలుసుకొని జీవితంలో ముందడుగు వేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో సమయం వృధా చేయవద్దు, డ్రగ్స్ కిట్స్ గురించి తెలియపరచి ఎవరైనా గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు తీసుకుంటే వారి యొక్క రక్తంలో మరియు యూరిన్లో ఐదు నుంచి ఏడు రోజులు దాని ప్రభావం ఉంటుందని ఈ డ్రగ్ కిట్స్ ద్వారా పరీక్షించి నిర్ధారణ చేసిన తర్వాత కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇతర చెడు అలవాట్లకు బానిస కాకుండా ఒక గోల్ ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు సేవించమని సేవించే వారి సమాచారం పోలీసులకు తెలుద్దామని ప్రతిజ్ఞ చేయించారు. మహిళలను పిల్లలను ఎవరైనా ఇబ్బందులకు గురిచేసిన అవహేళన చేసిన కళాశాల ఆవరణంలో షీటీమ్ ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఒక చీటీని అందులో రాసి వేయాలని విద్యార్థినిలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపల్ వెంకటరమణ, గజ్వేల్ షీటీమ్ బృందం శ్రీరాములు ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుల్ లావణ్య, కానిస్టేబుల్ మహేష్ మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గాంధీనగర్ గ్రామంలోకమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం

అక్షర విజేత, గణపురం:



గణపురం మండల పరిధిలోని గాంధీనగర్ గ్రామంలో కమ్యూనిటీ పోలీసింగ్ లోభాగంగా గ్రామస్తులతో మాట్లాడడం జరిగింది. ఇందులో ప్రధానంగా యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా చదువుపై శ్రద్ధ వహించి జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండాలని అదేవిధంగా తల్లిదండ్రులు కూడా వారి పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని గ్రామస్తులకు తెలియజేయడమైనది. గ్రామంలో ఎవరైనా ఇతరులను రెచ్చగొట్టే విధంగాగ్రామంలోశాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా వాట్సాప్ గ్రూప్ లలో ప్రచారం చేసిన ఇతరుల గురించి ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని వాట్సాప్ గ్రూపులలో ప్రచారం చేసిన వాట్సఅప్ స్టేటస్ లు పెట్టిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకొనబడును. వాట్సాప్ గ్రూపులలో శాంతి భద్రతలకు విగాథం కలిగించే ఏ రకమైన సమాచారమును ప్రచారం చేసిన గ్రూపు అడ్మిన్ లదే బాధ్యత అని గ్రామస్తులకుతెలియజేయడమైనది అదేవిధంగా గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి గ్రామస్తులు అందరూ సహకరించవలసిందిగా కోరడమైనది. అదేవిధంగా గ్రామస్తులకు ఏ సమస్య వచ్చినా నేరుగా పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలి డయల్ 100 ద్వారా మీ సమస్యను పోలీసులకు తెలియపరచవచ్చు అంతేకానీ చట్టాన్ని చేతిలోకి తీసుకొనిఎవరైనాప్రవర్తించినట్లయితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడునని గణపురం మండలం ఎస్సై రేఖ అశోక్ తెలిపారు.

# ఫోక్సో,ఎస్సీ,ఎస్టీ కేసులలో 60రోజులలో ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి

## క్రికెట్ బెట్టింగ్స్‌పై ప్రత్యేకమైన నిఘా ఏర్పాటు చేయాలి

## గంజాయి ఇతర మత్తు పదార్థాలను ఉక్కు పాదంతో అణిచివేయాలి



అక్షర విజేత సిద్ధిపేట

కమిషనర్ మాట్లాడుతూ ఫోక్సో ఎస్సీ ఎస్టీ కేసులలో 60 రోజులలో ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి, క్రికెట్ బెట్టింగ్స్ పై ప్రత్యేకమైన నిఘా ఏర్పాటు చేయాలి, గంజాయి ఇతర మత్తు పదార్థాలను ఉక్కు పాదంతో అణిచివేయాలి. నూతన టెక్నాలజీని అధికారులు సిబ్బంది అందిపుచ్చుకోవాలి ఏరోజుకు కారోజు అప్డేట్ కావాలి, కేసు నమోదైన వెంటనే నిందితులను అరెస్టు చేయాలి,నిందితుల ను అరెస్టు చేసే విషయంలో ఎలాంటి జాప్యం ఉండకూడదు, ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యను పరిష్కరించాలి. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలి, లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా డిస్పోజల్ చేయాలి, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. సీసీటీఎంఎస్ డాటా ప్రతిరోజు మానిటర్ చేయాలి,నేను సైతం సీసీ కెమెరాలను జియో టాకింగ్ చేయాలి, 2023,2024 సంవత్సరంలో పెండింగ్ ఉన్న కేసులలో అన్ని కోణాలుల్లో పరిశోధన చేసి కేసులు ఫైనల్ చేయాలని సూచించారు. దొంగతనాల నివారణ గురించి ప్రత్యేక చర్యలు చేపట్టాలి రాత్రి సమయాలలో బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ అధికారులు సిబ్బంది నిరంతరంగా విధులు నిర్వహించాలి. డయల్ 100 కాల్ రావాలి వెంటనే రెస్పాండ్ అయి స్వార్థమైనంత త్వరగా సంఘటన స్థలానికి వెళ్లి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. డయల్ 100 కాల్స్ పై అలసత్వం వహించవద్దు. నాన్ బేలబుల్ వారెంట్ ,ఎన్ బి డబ్ల్యూ ఎస్, సాధ్యమైనంత త్వరగా ఎగ్జిక్యూట్ చేయాలని సూచించారు. సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో ఫోన్లు పోయినట్టు నమోదైన ఫిర్యాదులలో వెంటనే ఫోన్లు రికవరీ చేయాలని సూచించారు. పెండింగ్ ఉన్న దరఖాస్తులను విచారణ చేసి త్వరగా డిస్పోజల్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సిద్దిపేట ఏసీపీ మధు,ఇన్స్పెక్టర్లు వాసుదేవరావు,ఉపేందర్, విద్యాసాగర్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఎస్బి ఇన్స్పెక్టర్లు కిరణ్, శ్రీధర్ గౌడ్, ఏఓ యాదమ్మ, సూపరింటెండెంట్ ఫయాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# సంపూర్ణ ఆరోగ్యానికి జాగ్రత్తలు తప్పని సరి!



అక్షరవిజేత మామడ:

అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా మామడ మండల పరిధిలోని తాండ్ర గ్రామం లో వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో సీజనల్ వ్యాధులు,స్త్రీ సంబంధిత సమస్యలు,నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది,సుమారు వంద రోగులను కు పరీక్షలు జరిపి ఉచితంగా మందుల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండాలంటే వ్యాధుల పట్ల , తీసుకోవలసిన జాగ్రత్తల పైన అందరికీ మంచి అవగాహన ఉండాలని, ధూమపానం , గుట్కా,మద్యపానం లాంటి వాటికి దూరంగా ఉండాలని, మంచి పౌష్టికాహారం తీసుకోవాలనీ, ఎండాకాలంలో వడదెబ్బకు గురికాకుండా తగినంతగా నీరు త్రాగుతూ,తలకు టోపీలు రుమాలు ధరించి తప్పనిసరి అయితేనే మధ్యాహ్నం పూట బయటకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రమేష్ రావు, వైద్యులు డాక్టర్ శ్రీమతి అనిత,డాక్టర్ ఉదగిరి రామకృష్ణ,డాక్టర్ ఉప్పు కృష్ణంరాజు , ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శ్రీలత రెడ్డి, నర్సయ్య,సుధాకర్,టెక్నిషియన్స్ ఉమా మహేశ్వర్,లక్ష్మణ్ మరియు రేంజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# డ్రంక్ అండ్ డ్రైవ్,రాంగ్ సైడ్ డ్రైవింగ్ పట్టుబడ్డ వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించిన ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్



అక్షర విజేత సిద్ధిపేట

ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ఎట్టి పరిస్థితుల్లో రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయవద్దని, దానివల్ల మీకు ప్రమాదం మీ ఎదుటి వారికి ప్రమాదం ఉంటుందని తెలిపారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపినచో రోడ్డు ప్రమాదాల నివారించడం సులభం అవుతుందన్నారు.మోటార్ సైకిల్ వాహనదారుడుతప్పకుండా హెల్మెట్ ధరించాలని తెలిపారు.సిద్దిపేట పట్టణం లో త్రిబుల్ రైడింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, రాష్ అండ్ నెగ్లిజెన్సీ డ్రైవింగ్, వితౌట్ హెల్మెట్, తదితర ట్రాఫిక్ వైలేషన్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వాహనాల పై పెండింగ్ చాలాన్ ఉన్న వాహనదారులు ఎప్పటికప్పుడు క్లియర్ చేసుకోవాలని సూచించారు.

# గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ బహుకరణ




## - బిజెపి నాయకుల ఆధ్వర్యంలో అంబులెన్స్‌కు పూజా కార్యక్రమం



అక్షర విజేత గజ్వేల్:

గజ్వేల్ పట్టణ కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రి కి మెదక్ ఎంపీ రఘునందన్ రావు సహకారంతో అంబులెన్స్ బహుకరణ చేశారు.బుధవారం రోజు గజ్వేల్ బిజెపి నాయకుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు మాదారి జశ్వంత్ రెడ్డి,గజ్వేల్ నియోజకవర్గ నాయకులు బండారు మహేష్ మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు జన్మదినం సందర్భంగా పార్లమెంట్ పరిధిలో ఉన్నటువంటి ప్రతి నియోజకవర్గానికి ఇచ్చిన మాట ప్రకారం అంబులెన్స్ ను మంజూరు చేయడం జరిగిందని,దాంట్లో భాగంగా గజ్వేల్ నియోజకవర్గానికి ఇచ్చినటువంటి అంబులెన్స్ కు భారతీయ జనతా పార్టీ నాయకులతో మరియు ఆసుపత్రి సిబ్బందితో కలిసి పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.అంబులెన్స్ నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రతి పేద కుటుంబానికి ఉచితంగా 24 గంటల పాటు అందుబాటులో ఉంటుందన్నారు.ప్రజా సేవే లక్ష్యంగా మానవసేవే మాధవ సేవ అనే లక్ష్యంగా ఓట్లు వేసి మంచి మెజారిటీతో గెలిపించిన మెదక్ పార్లమెంటు ప్రజలందరికీ నాణ్యమైనటువంటి వైద్యం నాణ్యమైనటువంటి విద్య అందించడమే రఘునందన్ రావు భారతీయ జనతా పార్టీ లక్ష్యమన్నారు.పేదల కోసం పనిచేసేటువంటి ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమని పేదల గురించి ఆలోచించేటువంటి వ్యక్తి పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావు అని గుర్తు చేశారు.గతంలో ఉన్నటువంటి పార్లమెంటు సభ్యుడు నియోజకవర్గం పబ్బులు కావాలని,బార్లు కావాలని అడిగారన్నారు.కానీ మా రఘు అన్న పేద ప్రజలకు అవసరమైనటువంటి నాణ్యమైనటువంటి వైద్యం అందించాలనే లక్ష్యంతో అంబులెన్సులు పంపిణీ చేశారని గుర్తు చేశారు.అనంతరం బిజెపి నాయకులతో కలిసి రఘునందన్ రావుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు ఏళ్ళు రామ్ రెడ్డి,ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ అన్నపూర్ణ,వారి సిబ్బంది బిజెపి సీనియర్ నాయకులు ఉప్పల మధుసూదన్, కోదండడం,శ్రీనివాస్ రెడ్డి,ఐలా మహేందర్, పంజాలా వెంకటేష్ గౌడ్, బారు అరవిందు,మర్కంటీ ఏగొండ,కొన్నే రాజశేఖర్ రెడ్డి,నరసింహ చారి,రమేష్, మహిళా మోర్చా నాయకులు సుమతి,మమత,స్వరాజ్యలక్ష్మి,సరిత,యువమోర్చా నాయకులు కర్ణాకర్,శరత్,రిక్కీ గౌడ్,రాఖి,రాజు బిజెపి నాయకులు కార్యకర్తలు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఇద్దరికీ 3 రోజుల జైలు శిక్ష, 2000/- జరిమానా

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో 06, మందికి రూ.8,000/- వేల జరిమానా

అక్షర విజేత సిద్ధిపేట

సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 06 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా బుధవారం రోజు సిద్దిపేట సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు,న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 06 మందికి కలసి ? 8,000/-వేల రూపాయల జరిమాన విధించారు ఇద్దరికి 3 రోజుల జైలు శిక్ష విధించారు. మూడు రోజుల జైలు శిక్ష పడిన వారి వివరాలు, ఇట్ల దుర్గయ్య తండ్రి ఎల్లయ్య గ్రామం ఎన్సాన్ పల్లి, మండలం సిద్దిపేట. బోయిని రాజు తండ్రి మల్లయ్య నాసర్ పూర్ సిద్దిపేట పట్టణం. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొన్న 300మంది మంగోల్ గ్రామస్తులు

## భాజ భజంత్రిలతో తలంబ్రాలను దేవాలయానికి తీసుకెళ్లారు

## మొదటిసారిగా మా గ్రామానికి తలంబ్రాలు రావడం అదృష్టమన్నారు

## రామకోటి రామరాజును సన్మానించిన మంగోల్ గ్రామస్తులు



అక్షర విజేత గజ్వేల్ :

భద్రాచల సీతారాముల కల్యానానికి తెలంగాణ రాష్ట్రం నుండి 250కిలోల గోటి తలంబ్రాలు అందించాలనే సంకల్ప దీక్షతో గ్రామ, గ్రామాన శ్రీకారం చుట్టింది గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సంస్థ.అందులో భాగంగా బుధవారం రోజు కొండపాక మండలం మంగోల్ గ్రామంలో తలంబ్రాలను తీసుకొస్తున్న సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు ని భక్తులు భాజ భజంత్రిలతో భగవన్నామ స్మరణతో గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు చేసి హనుమాన్ దేవాలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. 300 పైగా భక్తులు పాల్గొని రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను ఒలిచి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజుకు అందజేశారు. వారిచే రామనామ స్మరణ చేయించి రామనామం గురించి, భద్రాచల గోటి తలంబ్రాల యొక్క పవిత్రత గురించి తెలియజేశారు.ఈ సందర్భంగా రామకోటి రామరాజు చేస్తున్న నిర్విరామ ఆధ్యాత్మిక సేవకు భక్తులు ఘనంగా సన్మానించారు. అనంతరం భక్తులుమాట్లాడుతూ మేము భద్రాచలం వెళ్లలేక పోయిన కూడా మేము చేతులతో ఒలిచిన ఈ గోటి తలంబ్రాలు వెళ్లడం ఆనందంగా ఉందని భక్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కొడకండ్ల పవన్ కుమార్ శర్మ, ఆలయ ప్రతినిధులుతదితరులు పాల్గొన్నారు.



# వికారాబాద్ జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు గా నూలి బస్వరాజ్ పటేల్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

వికారాబాద్ జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా నూలి బస్వరాజ్ పటేల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.కార్యవర్గానికి ఎన్నిక నిర్వహించగా జిల్లా న్యాయవాదులు అందరు నూలి బస్వరాజ్ పటేల్ కు మద్దతు తెలిపి అధ్యక్షుడిగా ఎన్నిక చేశారు. అదేవిధంగా పోలీస్ వెంకట్ రెడ్డి ని కార్యదర్శిగా, మోహన్ రాథోడ్ ని కోశాధికారిగా పరమేశ్ ని క్రీడలు, సంస్కృత్య కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి శుక్లవర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నూలి బస్వరాజ్ పటేల్ ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన జిల్లా న్యాయవాదులందరికి ధన్యవాదాలు తెలిపారు. జిల్లా న్యాయవాదుల సమస్యలు పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.

## ఏడుకొండల వాడి సేవలో చొప్పదండిసాయి మహిళా సేవా సమితి బృందం



**అక్షర విజేత,చొప్పదండి:**

అన్నమాచార్య వర్ధంతి సందర్భంగా అలిపిరి మెట్లవద్ద కోలాట మహోత్సవం తిరుమల తిరుపతి దేవస్థానం ఆహ్వానమేరకు శ్రీ వేంకట అన్నమాచార్య సేవా సమితి ఆద్వర్యంలో జరుగుతున్న కోలాటమహోత్సవంలో సాయి మహిళా సేవా సమితి చొప్పదండి బృందం పాల్గొన్నారు. అనంతరం తిరుమలలో జపాల ఆంజనేయస్వామి దేవాలయంలో సాయి సేవా సమితి బృందం హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. మా బృందానికిశ్రీవారి దర్శనం భాగ్యం కల్పించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో దండె లావణ్య, జమున, దూస లావణ్య, కొక్కుల వాణి, స్వతంత్రభారతి, ఇనుకొండ లత, మంద విజయ, గుర్రం విజయలక్ష్మి, పద్మ, పెంచికల రమాదేవి, నందికొండ అరుణ, కరుక వాణి, గుర్రం కవిత,ఉప్పు వాజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మైలర్ దేవ్ పల్లి అలీ నగర్ కాలనీ లో విషాదం

**పసిబిడ్డను గదిలో పడుకోబెట్టి స్నానానికి వెళ్ళింది తల్లి**
**తిరిగి వచ్చి చూసే సరికి పాప మంచం పై**
**కనిపించలేదు. పసిబిడ్డ తల్లి చుట్టుపక్కల గాలింపు**
**ఒక బకెట్ లో పాప నీళ్లలో పడి మృతి చెందిన ఘటన**
**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మైలర్ దేవ్ పల్లి పోలీసులు**



**అక్షర విజేత రాజేంద్రనగర్**

రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో అలీ నగర్ కాలనీ లో విషాదం జరిగింది. 15 రోజుల పసికందు అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది.తమిళనాడుకు చెందిన మనీ, విజ్జి భార్య భర్తలు, వీరికి గత 15 రోజుల క్రితం పాప జన్మించింది.మనీ అలీ నగర్ లోని జయ, కో బిస్కెట్ కంపెనీలో పని చేస్తూ వర్కర్స్ క్వార్టర్స్ లో గత నాలుగు సంవత్సరాలుగా నివసిస్తున్నారు. బుధవారం నాడు బాలిక తల్లి మధ్యాహ్నం తన పసిబిడ్డను గదిలో పడుకోబెట్టి స్నానానికి వెళ్ళింది. తిరిగి వచ్చి చూసే సరికి పాప మంచం పై కనిపించలేదు. పసిబిడ్డ తల్లి చుట్టుపక్కల గాలించారు.

ఒక బకెట్ లో పాప నీళ్లలో పడి ఉన్న విషయాన్ని గమనించారు. వెంటనే ఆ పాపను స్థానిక సహాయంతో ఆసుపత్రి కి తరలించారు. అప్పటికే పాప మృతి చెందినట్లు డాక్టర్ తెలిపారు. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసిన మైలర్ దేవ్ పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



## చొప్పదండి మున్సిపాలిటీ వారసంతల వేలం

**వారసంతల వేలంతో మున్సిపాలిటీకి భారీ ఆదాయం**



**అక్షర విజేత,చొప్పదండి:**

చొప్పదండి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు ఆధ్వర్యంలో బుధవారం వారసంతల వేలం నిర్వహించారు 2025 ఏప్రిల్ 2026 మార్చి ఆర్థిక సంవత్సరానికి ఉండే కాలపరిమితితో ఈ వేలం నిర్వహించారు ఈ వేళలో ఆరుగురు పాల్గొనగా ప్రతి శుక్రవారం జరిగే కూరగాయల వారసంత చెట్పల్లి శ్రీనివాస్ దక్కించుకున్నారు గొర్రెల మేకల వారసంత హక్కులను నూనె చంద్రయ్య ఈ వేలంలో మున్సిపాలిటీకి దాదాపు 15 లక్షల రూపాయల ఆదాయం వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ నాగరాజు తెలిపారు ఈ కార్యక్రమంలో మేనేజర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సరూర్‌నగర్ అప్సర హత్య కేసులో సంచలన తీర్పు

**పూజారి సాయి కృష్ణకు జీవిత ఖైదు...మరో ఏడేళ్లు జైలు శిక్ష**



**అక్షర విజేత రాజేంద్రనగర్**

2023లో తెలుగు రాష్ట్రాలలో కలకలం రేపిన అప్సర హత్యకేసుపై రంగారెడ్డి కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేయడంతో పూజారి వెంకట సాయికృష్ణ అప్సరను అత్యంత దారుణంగా హత్య చేసిన కేసులో కోర్టు బుధవారం తీర్పు వెల్లడించింది.ఈ కేసులో వెంకట సాయికృష్ణను దోషిగా నిర్ధారించిన కోర్టు జీవిత ఖైదు విధించింది. మరోవైపు సాక్ష్యాలు తారుమారు చేసినందుకు మరో ఏడేళ్లు జైలు శిక్ష విధించింది. అలాగే మృతురాలు అప్సర కుటుంబానికి రూ.10 లక్షలు ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. ఈ తీర్పుపట్ల అప్సర కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిందితుడికి ఉరిశిక్ష వేస్తే తమ కూతురు ఆత్మకు శాంతి కలిగేదని కుటుంబ సభ్యులు చెప్తున్నారు.అప్సరతో పూజారికి ఇల్లీగల్ అఫైర్సరూర్ నగర్ వెంకటేశ్వర కాలనీలో బంగారు మైసమ్మ కాశీ వైద్యనాథేశ్వర దేవాలయం ఉంది. ఈ దేవాలయం ఓవైపు ఇంట్లో అప్సర కుటుంబం జీవిస్తోంది. గుడికి మరోవైపు ఉన్న అపార్ట్‌మెంట్లో పూజారి సాయికృష్ణ తన ఫ్యామిలీతో జీవిస్తున్నాడు. అయితే అప్సరకు దైవ భక్తి ఎక్కువ. దీంతో ప్రతీరోజు అప్సర బంగారు మైసమ్మ కాశీ వైద్యనాథేశ్వర ఆలయానికి వచ్చి దర్శనం చేసుకుని వెళ్లేది. అలాగే ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు...పూజలు ఉన్నప్పుడు వాలంటీర్‌గా సేవలు అందించేది. ఈ క్రమంలో అప్సరతో పూజారి వెంకట సాయి కృష్ణకు పరిచయం ఏర్పడింది. అలా ఏర్పడిన పరిచయం వివాహేతర సంబంధానికి దారి తీసింది. అప్సర ఇంటికి తరచూ పూజారి వెంకట సాయి కృష్ణ తరచూ వచ్చి వెళ్తూ ఉండేవాడు. కొన్నాళ్లుగా వీరిద్దరి మధ్య వివాహేతర సంబంధం ఉన్నప్పటికీ ఇరు కుటుంబ సభ్యులకు ఏమాత్రం అనుమానం రాలేదు. అంతేకాదు ఇద్దరూ కలిసి బయటకు సైతం వెళ్లేవారు.

**శంషాబాద్‌లో హత్య**

వివాహేతర సంబంధాన్ని ఎన్నాళ్లో కొనసాగించలేము అని భావించిన అప్సర



పెళ్లి చేసుకోవాలని పూజారి వెంకట సాయి కృష్ణపై ఒత్తిడి పెంచింది. అయితే అప్పటికే వెంకట సాయి కృష్ణకు పెళ్లై నాలుగేళ్ల కుమార్తె సైతం ఉంది. దీంతోపెళ్ళికి పూజారి నిరాకరించాడు. గుడిలో ఒక అర్చకుడిగా ఎంతో పేరు ప్రఖ్యాతలు ఉన్న తనకు అప్సర వల్ల ఎక్కడ చెడ్డపేరు వస్తుందోనని భావించాడు. అటు భార్య పిల్లలను వదులు కోలేక..ఎక్కడ పరువుపోతుందోనని ఆందోళన చెందాడు. అయితే అప్సరను అడ్డు తొలగిస్తే ఈ రెండు సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని భావించాడు. ఇందుకు పక్కా ప్లాన్ వేశాడు వెంకట సాయి కృష్ణ. అప్సరను బెంగళూరు వెళ్దామని చెప్పి నమ్మించాడు. దీంతో అప్సర లగేజి తీసుకుని పూజారి కారు ఎక్కింది. ఇద్దరూ కారులో వెళ్లారు. అయితే శంషాబాద్ వద్ద అప్సరను పూజారి హత్య చేశాడు.

**హత్య చేసి మరీ కంప్లైంట్ చేసిన పూజారి**

అప్సరను హత్య చేసిన పూజారి వెంకట సాయికృష్ణ ఆమె మృతదేహాన్ని కారులో తీసుకువచ్చి ట్యాంకులో పూడ్చిపెట్టాడు. అనంతరం తనకు ఏమీ తెలియదు అన్నట్లు వ్యహరించాడు. నేరుగా ఇంటికి వచ్చేశాడు. అప్సర వాళ్ల ఇంటికి వెళ్లి ఆమె తల్లితో భద్రాచలం వెళ్లినట్లు చెప్పుకొచ్చాడు. అనంతరం అప్సర కనిపించడం లేదంటూ ఆమె తల్లితో కలిసి పోలీసులకు మిస్సింగ్ కంప్లైంట్ ఇచ్చాడు. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో కాల్ డేటా ఇతర సాంకేతిక ఆధారాల ప్రకారం అప్సరను వెంకట సాయికృష్ణ హత్య చేసినట్లు నిర్ధారించి తమదైన స్టైల్‌లో విచారించారు. ఈ విచారణలో వెంకట సాయికృష్ణ దోషిగా పోలీసులు నిర్ధారించారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టంకు తరలించిన సంగతి తెలిసిందే. దాదాపు రెండేళ్లుగా ఈ కేసు విచారణ జరుగుతుండగా బుధవారం(మార్చి26)న రంగారెడ్డి కోర్టు తీర్పు వెల్లడించింది. దోషి పూజారికి జీవిత ఖైదు విధించింది.

# వరి ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి

**జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా 2024-25 రబి సీజన్ కు సంబంధించిన వరి ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు.

బుధ వారం కలెక్టరేట్ తన ఛాంబర్ నందు రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై సమావేశము నిర్వహించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ రబీ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు.రబీ వరి కొనుగోలు ప్రణాళిక ప్రకారం ముందస్తు చర్యలు తీసుకోవాలని, మిల్లులకు తేమ లేకుండ నాణ్యమైన వరి ధాన్యాన్ని తరలించే విధంగా రైతులు కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూసుకోవలసిన బాధ్యత మన అందరి పై ఉందని అన్నారు. జిల్లా లో 128 వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని ,ప్రతి కొనుగోలు కేంద్రం దగ్గర ఫ్లెక్సీ ఏర్పాటు చేసి ధరలు, తేమశాతం తదితర వివరాలు ఏర్పాటు చేయాలన్నారు. కేంద్రం దగ్గర క్లీనింగ్ మిషన్, తేమ శాతం కొలిచే పరికరాలు, త్రాగునీరు ఇతర ఏర్పాట్లు చేయాలన్నారు. గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రం దగ్గర ఎ ఇ ఓ లు ఇచ్చే టోకెన్ల ప్రకారము రైతులు వారి వరిదాన్యం తీసుకురావాలని, జిల్లా లో లక్ష మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, మద్దత్తు ధర ఎ గ్రేడ్ - 2320/- లు, మరియు సన్న రకానికి అదనంగా క్వింటాళు కు రు. 500/- లు బోనస్ ఇవ్వడం జరుగుతుందని, సాదారణ - 2300/- ప్రతి క్వింటలకు ఉంటుందని, టార్పాలిన్లు, ప్యాడి క్లీనర్లు, తేమ యంత్రాలు , తూకం యంత్రాలు అందుబాటులో ఉంచాలని, రైతులు వారి ఆధార్ కార్డును నమోదు చేయాలన్నారు. చెక్ పోస్ట్ ల దగ్గర రెవిన్యూ, పోలీస్, సివిల్ సప్లై సిబ్బంది ని ఏర్పాటు చేయాలన్నారు. ప్రణాళిక ప్రకారం టోకెన్లు ఇచ్చి సెంటర్ లకు ధాన్యం వచ్చే విదంగా చూడాలని రైతులకు ఎలాంటి నష్టం కలుగకుండా వరి కొనుగోలు జరగాలని అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు సిద్ధం చేయాలన్నారు. 128 సెంటర్లలో ,జిల్లాలో ఒక లక్ష టన్నుల వరి ధాన్యం సేకరించే ప్రణాళిక పెట్టుకున్నట్లు తెలిపారు.అలాగే గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నాయని, మిగతా బ్యాగులకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రవాణా విషయంలో రైతులు నష్టపోకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డి. యస్.ఓ మోహన్ బాబు , డి. యం. సివిల్ సప్లై వెంకటేశ్వర్లు , వ్యవసాయాధికారి మోహన్ రెడ్డి ,మార్కెటింగ్ అధికారి సారంగపాణి , ఆర్ టీ ఎ వెంకట్ రెడ్డి అసిస్టెంట్ మేనేజర్ మోహన్ కృష్ణ, ఏజెన్సి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ సైకిల్ అసోసియేషన్ తరుపున పాఠశాల పిల్లలకు ఉగాది కనుక





**అక్షర విజేత, దుండిగల్ :-**

హైదరాబాద్ సైకిల్ గ్రూప్ అసోసియేషన్ రవీందర్ ఆధ్వర్యంలో భీమ్ సింగ్ నాయక్ చొరవతో దుండిగల్ తాండలో ఎంపీపీస్ పాఠశాలలో మహిళలకు పిల్లలకు ఉపయోగకరమైన గాజులు రబ్బరు బ్యాండ్లు స్టిక్కర్లు ఆడవాళ్లకు ఉపయోగపడే తదితర పరికరాలను ప్యాక్ చేసి పిల్లలందరికీ ఉగాది సందర్భంగా పంపిణి చేసారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంట్లో ఆడపిల్లలకు మరియు మహిళాలకు ఉపయోగ పడే వస్తువులను హైదరాబాద్ సైకిల్ గ్రూప్ తరుపున అందించడం విధంగా పాఠశాలకు విచ్చేసి అందరికీ ఉపయోగకరమైనవి. పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేకంగా రవీందర్ కి ధన్యవాదలు పిల్లలకు పాఠశాల కు ఎన్నో కార్యక్రమలు చేపడుతున్న భీమ్ సింగ్ నాయక్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొన్నారు

# మహిళలకు ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమానికి హాజరైన అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ గరిమ అగర్వాల్





అక్షర విజేత సిద్దిపేట

మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో సెట్విన్ ట్రైనింగ్ సెంటర్ సహకారంతో మహిళలకు ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాన్ని సెట్విన్ కార్యాలయంలో బుధవారం రోజు ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ గరిమ అగర్వాల్ విచ్చేసి భేటీ బచావో బేటి పడావో పథకంలో భాగంగా నిర్వహించబడుతున్న ఈ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని ఉపయోగించుకొని అందరూ వారి నైపుణ్యాల ను పెంపొందించుకొని సాధికారత వైపు అడుగులు వేయాలని మాట్లాడారు. అందుబాటులో వున్న స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్స్ ను ఉపయోగించుకుంటూ మహిళలు ముందు కెళ్లాలని మాట్లాడటం జరిగింది. మహిళలు పెంపొందించుకున్న నైపుణ్యాలను ఉపయోగించుకుంటూ వారి కాళ్ళ పైన వారు నిలబడే విధంగా స్వయం ఉపాధిని ఏర్పరుచుకోవాలని మాట్లాడడం జరిగింది. బాలికలు మరియు మహిళలు అందుబాటులో ఉన్న నాణ్యమైన విద్య మరియు అవకాశాలను ఉపయోగించుకుంటూ సాధికారత వైపు అడుగులు వేయాలని మాట్లాడడం జరిగింది.మహిళల కు రుణాలు మరియు శిక్షణ కార్యక్రమాలు, స్వయం ఉపాధిని పెంపొందించుకునే విధంగా వనరులు అందుబాటు లో ఉన్నాయనే విషయాన్ని అవగాహన కల్పించడం జరిగింది. సెట్విన్ టెక్నికల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ద్వారా వివిధ రకాల కోర్సులను అనగా కంప్యూటర్, బ్యూటీషియన్, మగ్గం, మెహందీ, ఐటిఐ మొదలగు వాటిని మహిళలకు అందుబాటు లో ఉంచడం జరిగింది అనే విషయాలను సెట్విన్ డిస్టిక్ కో ఆర్డినేటర్ అమీనా మాట్లాడడం జరిగింది. మహిళా భివృద్ధి శిశు సంక్షేమ శాఖ ద్వారా మహిళలకు అందుబాటులో ఉన్న సర్వీసెస్ గురించి జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడడం జరిగింది. అలాగే బుధవారం రోజు సెట్విన్ ద్వారా వివిధ రకాల శిక్షణలను పొందిన వారికి సర్టిఫికెట్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ వాసవి, జెండర్ స్పెషలిస్ట్ లావణ్య, సెట్విన్ టెక్నికల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ టీచింగ్ స్టాఫ్ మరియు మహిళలు పాల్గొనడం జరిగింది.

# మహిళా సంఘాలకు వడ్డీ లేని ఋణాలు విడుదల

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

తెలంగాణ ప్రజా ప్రభుత్వం ద్వారా మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, ఇందిరా మహిళా శక్తి పథకం అమలు చేస్తూ మహిళా అభ్యునతికి అనేక రకాల కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.అందులో భాగంగా మహిళా సంఘాలకు వడ్డీ లేని ఋణాలు అందిస్తుంది. మన వికారాబాద్ జిల్లా లో మొత్తం 10805 సంఘాలకు గాను ఏప్రిల్ 2024 నుండి జనవరి 2025 వరకు బ్యాంకు లింకేజి, స్త్రీనిది ఋణాలకు రూ.20.35 కోట్ల రూపాయలు మంజూరి చేయడం జరిగిందని అన్నారు.దీనికి మహిళా సంఘాల సభ్యులు హర్షం వ్యక్తపరుస్తూ తెలంగాణా ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) కి ప్రత్యేకమైన ధన్యవాదములు తెలపడం జరిగింది. అదేవిధంగా మా మహిళా సంఘాల అభివృద్ధికి కృషి చేస్తున్న గ్రామీణాభివృద్ధి సంస్థ జిల్లా అధికార యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలియజేసినారు.

# జై తెలుగుదేశం జై జై తెలుగుదేశం

అక్షర విజేత నారాయణపేట/దామరగిద్ద




ఈనెల 29న తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా.మీ గ్రామ.మండల. అసెంబ్లీ.పార్లమెంటు నియోజకవర్గ కేంద్రాలలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు చేపట్టగలరు అదేవిధంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ ఎన్టీఆర్ నివాళులు అర్పించడం కేక్ కటింగ్ అన్నదాన కార్యక్రమాలు చేపట్టగలరు.దామరగిద్ద మండల కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరుగుతుంది అదెవిదముగ ఉదయం 8 గంటలకు జండా ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుంది తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అభిమానులు హాజరై కార్యక్రమం విజయవంతం చేయగలరని కోరుతున్నాను రాములు యాదవ్ పార్లమెంట్ హడక్ కమిటీ మెంబర్

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసింది

## రైతు భరోసాపై రైతులు ఎక్కడికక్కడ కాంగ్రెస్ నాయకులను నిలదీయాలి" బిఆర్ఎస్ పార్టీ నాయకులు దాచరం కనకయ్య



అక్షర విజేత గజ్వేల్ :

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులు తమ పంటలు తామే కాల్చుకునే పరిస్థితి వచ్చిందని కొండపోచమ్మ మాజీ డైరెక్టర్ జగదేవపూర్ మండలం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచారం కనకయ్య అన్నారు. హామీల పేరుతో రైతులకు కాంగ్రెస్? ప్రభుత్వం అన్యాయం చేసిందని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి చిల్లర మాటలు మానుకోవాలని మాజీ ముఖ్యమంత్రి గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ పై మాట్లాడే నైతిక హక్కు రేవంత్ రెడ్డికికాంగ్రెస్ నాయకులకు లేదని కనకయ్య ఫైరయ్యారు.

బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి 17 నెలలు అవుతున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలో ఇంతవరకు రైతు రుణమాఫీ పూర్తిగా చేయలేదని పైగా రైతు బంధు మింగిన రాబందు ముఖ్యమంత్రి రేవంత్ అని మండిప డ్డారు. గత బీఆర్ఎస్ పాలనలో మిషన్ భగీరథ నీరు రెండు అంతస్థుల వరకు నీటి సరఫరా అవుతే ఇప్పుడు ప్రజలకు సరిపడినన్ని నీటి సరఫరా కూడా జరగడం లేదని పైగా మిషన్ భగీరథ నీటి సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వం కోత విధించిందని ఆరోపించారు. గత కేసీఆర్ పాలనలో గజ్వేల్ నియోజకవర్గాన్ని వేల కోట్ల నిధులతో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దారని

అన్నారు. గజ్వేల్ కి రైలు, రేక్ పాయింట్, అద్వితీయ

మైన ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, ఎడ్యుకేషన్ హబ్, నాలుగు వరసల రోడ్లు, మహతి ఆడిటోరియం, ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి, పాండవులచెరువు, హార్టీకల్చర్ మరియు అగ్రికల్చరల్ యూనివ

ర్శిటీ, గజ్వేల్ రింగురోడ్డు ఇలా చెప్పుకుంటూ పోతే వేలకోట్లతో కేసీఆర్ గజ్వేల్ ని అందంగా అభివృద్ధి చేశారన్నారు. కానీకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గజ్వేల్ లో

ప్రారంభించిన దాదాపు రూ.181 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను నిలుపుదల చేశారని ఆరోపించారు.

అధికారంలోకి వచ్చి 17 నెలల పాలనలో గజ్వేల్ లోఒక్కరూపాయి పని కూడా చేయలేదన్నారు. గత కేసీఆర్ పాలనలో మల్లన్నసాగర్ భునిర్వాసితులకు రూ.1260కోట్ల రూపాయలను ఇచ్చామని, 90 శాతం వాళ్ల సమస్యలను పరిష్కరించామని అన్నారు. ఒక 5 నుంచి 10శాతం వరకు న్యాయం చేయాల్సి ఉందని అందుకు

రూ.200 కోట్ల వరకు నిధులు విడుదల చేస్తే సరిపో

తుందని అన్నారు. ఆనాడు మల్లన్నసాగర్ నిర్వాసితుల

పక్షాన రేవంత్ రెడ్డి చేసిన దీక్ష నాటకమా.. లేదా నిజమా అని ప్రశ్నించారు. నిజమైతే అధికారంలో

ఉన్నది మీరే కాబట్టి ఎందుకు వారికి న్యాయం చేయలేక పోతున్నారని ప్రశ్నించారు. "హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద ధర్నాలకు అనుమతించడం లేదు. పోలీసులు ఆశా కార్యకర్తలను సొమ్మసిల్లేలా కొట్టారు. గతంలో సర్వశిక్షా సిబ్బంది సమ్మెను సర్కార్ అణిచివేసింది. రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి ప్రభుత్వం చేతులెత్తేసింది. మాఫీ అయినవాళ్లు తక్కువ, కానివాళ్లే ఎక్కువ. రూ.2 లక్షలకు పైగా రుణం ఉన్న వారు పైడబ్బులు చెల్లిస్తే, మాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం, ఆరునెలలైనా వారికి మాఫీ చేయడం లేదు. దేవుళ్లమీద ఒట్టుపెట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను మోసం చేశారు. రాష్ట్రంలో అక్కాచెల్లెళ్లు, నిరుద్యోగులు, రైతులు ఆసరా పింఛనుదారులు దగాపడ్డారు. ఈ విషయమై అసెంబ్లీలో అడిగితే ప్రతిదాడులు చేస్తున్నారు తప్పితే సమాధానాలు ఇవ్వడం లేదు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయాన్ని కూడా ఎత్తేశారు. రుణమాఫీ, రైతు భరోసాపై రైతులు ఎక్కడికక్కడ కాంగ్రెస్ నాయకులను నిలదీయాలి" అని చెప్పారు,

"వానాకాలం రైతుభరోసా ఎగ్గొట్టారు. యాసంగికి ఊరించి, ఊరించి వేస్తున్నారు. బడా కాంట్రాక్టర్లకు మాత్రం రూ.14 వేల కోట్ల బిల్లులు ఇచ్చారు. విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులకు డబ్బులివ్వమంటే ఉండవు! 25వ తేదీ వచ్చినా అంగన్వాడీ సిబ్బందికి జీతాలు ఇవ్వలేదు. డబ్బుల్లేవంటున్న ప్రభుత్వం... రూ.20 వేల కోట్లతో హెచ్ఎండీఏలో, రూ.15 వేల కోట్లతో హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్, రూ.7 వేల కోట్లతో జీహెచ్ఎంసీలో టెండర్లు ఎలా పిలుస్తోంది? ఫ్యూచర్ సిటీ పేరు మీద సీఎం అత్తగారి గ్రామమైన ఆమనగల్లుకు రూ.5వేల కోట్లతో 10 లేన్ల రోడ్డు ఎలా వేస్తున్నారు? సంపూర్ణ రుణమాఫీ అయ్యేదాకా కాంగ్రెస్ వెంట పడతాం. రైతుల పక్షాన నిలదీస్తూనే ఉంటాం అని కనకయ్య స్పష్టం చేశారు.

# జిల్లా కేంద్రంలో సీటిజన్ క్లబ్ అఖిల భారత యాదవ మహాసభ

నారాయణ పేట జిల్లా కార్యవర్గ సమావేశ కార్యక్రమం

నారాయణ పేట జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడు గా బాల్ రాజ్ యాదవ్ ఎన్నిక



అక్షర విజేత నారాయణపేట

జిల్లా కేంద్రంలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యవర్గానికి, అలాగే రాష్ట్ర యువజన విభాగం,జిల్లా కార్యవర్గానికి, నారాయణ పేట జిల్లా.యువజనవిభాగం,యాదవ సోదరులకు ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఏ నమ్మకం తో నాకు జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడుగా.నియమించారో అదే నమ్మకంతో మన యాదవ జాతీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించి మన సంఘం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. నారాయణ పేట జిల్లా లో యాదవ సోదరులు అనేక రకాలుగా వెనుక బడి ఉన్నారు. కనుక యాదవులు అభివృద్ధి కోసం నా శాయ శక్తుల్ల క్రుషి చేస్తానన్నారు ఇట్టి కార్యక్రమంలో యాదవులు సోదరులు పాల్గొన్నారు

# ఆత్మ కమిటీ చైర్మన్‌గా మద్దూర్ మల్లారెడ్డి ఎన్నిక



అక్షర విజేత గజ్వేల్:

సిద్దిపేట జిల్లా గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ ఆత్మ కమిటీ చైర్మన్ గా మద్దూర్ మల్లారెడ్డి ఎన్నిక కాగా బుదవారం గజ్వేల్ పట్టణంలో ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ విగ్రహానికి, ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఐఓసీ కార్యాలయానికి చేరుకున్న కాంగ్రెస్ శ్రేణులు, ఆత్మ కమిటీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, ఈ ఆత్మ కమిటీలో 24 మంది డైరెక్టర్లతో చైర్మన్ పదవి బాధ్యతలు తీసుకున్న సందర్భంగా వారు మాట్లాడుతూ నాకు ఈ పదవి ఇచ్చిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ కు సీఎం రేవంత్ రెడ్డి లకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు ఐటీ శాఖ మంత్రి సుధీర్ బాబు కు జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, మైనంపల్లి హనుమంతరావుకు, టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి కాంగ్రెస్ కార్యకర్తలకు అందరికీ నా యొక్క హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. నాకు ఇచ్చిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి రైతులకు నాయకులకు అందరికీ అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్లు, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు రాచకొండ ప్రశాంత్, కాంగ్రెస్ నాయకులు వెంకట నరసింహారెడ్డి, భాను ప్రకాష్ రావు, ఏర్ల రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి

అక్షర విజేత నారాయణపేట/మరికల్



మరికల్ మండల కేంద్రంలో ముస్లిం సోదరుల ఉపవాస దీక్ష లో భాగంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న నారాయణ పేట జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. మరికల్ మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులు, సినియర్ నాయకులు,ముస్లిం సోదరులు , యువ నాయకులు పార్టీ కార్య కర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి ఆలయ అభివృద్ధి కొరకు నగదు అందజేత




అక్షర విజేత ,గణపురం:

గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధి కొరకు గణపురం మండల కేంద్రంలోని శ్రీ నారాయణ హై స్కూల్ నిర్వహకులు రామాలయ అభివృద్ధి కొరకు 11,116 రూపాయలను ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ కు అందజేయడంజరిగింది.అదేవిధంగా నారాయణ హై స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మా స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు మంచి మార్కులతో ర్యాంకులను సాధించాలని సీతారాముల స్వామివారిని కోరుకుంటూ ప్రతి సంవత్సరం ఆలయ అభివృద్ధికి మా వంతు సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమంతో పాటు, పిఏసిఎస్ అభివృద్దే ముఖ్యం

శివారెడ్డి పెట్ పిఏసిఎస్ చైర్మన్ మాసన్న గారి ముత్యం రెడ్డి



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

రైతుల సంక్షేమంతో పాటు, శివారెడ్డి పెట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్) అభివృద్ధి ముఖ్యమని శివారెడ్డి పెట్ పిఏసిఎస్ చైర్మన్ మాసన్న గారి ముత్యం రెడ్డి అన్నారు. బుధవారం వికారాబాద్ పట్టణంలో గల శివారెడ్డి పెట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్) లో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివారెడ్డి పెట్ పి ఎస్ ఎస్ చైర్మన్ ముత్యం రెడ్డి మాట్లాడుతూ, శివారెడ్డి పెట్ పి ఎస్ సి ఎస్ లో మొత్తం సభ్యులు 12821 మంది ఉన్నారని, ఇందులో సభ్యత్వమునకు అర్హులు 5242 మంది, తాత్కాలిక సభ్యులు 7579 మంది ఉన్నారని అన్నారు. ఎస్సీ సభ్యులు 1206 మంది, ఎస్టీ సభ్యులు 577, బీసీ సభ్యులు 1677 మంది, ఓసి సభ్యులు 1782మంది ఉన్నారని అన్నారు. శివారెడ్డి పెట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో బంగారు నగలు కుదువ పెట్టినవారు ఉన్నారని అన్నారు. ఇందులో స్వల్పకాలిక అప్పులు 2004 మంది, సేవింగ్స్ అకౌంట్ తీసుకున్నవారు 10644 మంది ఉన్నారని, ఫిక్సెడ్ డిపాజిట్ 221 మంది ఉన్నారని అన్నారు. అందరం కలిసి శివారెడ్డి పెట్ ప్రాథమిక సహకార సంఘం (పిఏసిఎస్) అభివృద్ధి చెందడానికి కృషి చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ ఉపాధ్యాక్షుడు పాండు, పాలకవర్గ సభ్యులు జనార్దన్ రెడ్డి, లక్ష్మమ్మ, నర్సింలు, ఎన్ కిషన్ నాయక్, పెంటమ్మ, విమలమ్మ శ్రీనివాస్ రెడ్డి, రామ్ రెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ బాధితునికి అందజేత

– మర్కూక్ ఎస్సై దామోదర్



అక్షర విజేత గజ్వేల్

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం చేబర్తి గ్రామానికి చెందిన లింగాని బాను బుధవారం రోజు సాయంత్రం నాలుగు గంటల సమయంలో తన యొక్క మొబైల్ ను అంగడికిష్టాపూర్ లో పోగొట్టుకొన్నాడు పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫోను పోయిందని దరఖాస్తు ఇవ్వగా,పోలీస్ వారు వెంటనే స్పందించి భాను పోగొట్టుకున్న మొబైల్ ను సిఈఐఆర్ టెక్నాలజీ ద్వారా గంట వ్యవధిలో కనుగొని ఎస్సై దామోదర్ బాధితునికి అప్పగించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సై దామోదర్ మాట్లాడుతూ ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే,లేదా గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా ఎత్తుకొని పోయిన వారు వెంటనే కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సిఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్) పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్ ను నేరుగా బ్లాక్ చేయవచ్చని,తద్వారా కోల్పోయిన ఫోన్ ను తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు.ఈ పోర్టల్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మరియు ఎవరన్నా సెకండ్ హ్యాండ్ ఫోన్స్ అమ్మితే కొనవద్దని సూచించారు.

# పిల్లలను క్షయ వ్యాధి నుండి రక్షించుకుందాం

## డీఎంహెచ్ వో రాజశ్రీ




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ,టి బి అలర్ట్ ఇండియా ఆధ్వర్యంలో పిల్లల్లో క్షయ వ్యాధి నిర్మూలనపై శిక్షణ కార్యక్రమం ను నగరంలోని స్థానిక నిఖిల్ సాయి హోటల్ లో నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రాజశ్రీ , డిసిహెచ్ఎస్ శ్రీనివాస్ ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా డివిజనల్, మండల స్థాయిలో పిల్లల్లో క్షయను గుర్తించడం పై అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించారు. సామాజిక ఆరోగ్య కేంద్రం ఏరియా ఆసుపత్రి జిల్లా ఆసుపత్రి లలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆరోగ్య సిబ్బంది వివిధ ప్రభుత్వ సంస్థలు ప్రైవేట్ సంస్థలు స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో క్షయ రహిత జిల్లాగా మార్చుదామన్నారు. ఆరోగ్య సిబ్బంది, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అధికారులు పిల్లల్లో క్షయ లక్షణాలను ముందుగా గుర్తించి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. సిబ్బంది క్షేత్రస్థాయిలో క్షయ గురించి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇక్కడ శిక్షణ తీసుకున్న అధికారులు వారి వారి ప్రాంతాలలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి క్షయ నిర్ధారణ కేసులను పెంచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ రాజు గౌడ్,సాతి నేషనల్ కో ఆర్డినేటర్ డా సందీప్, అనామిక,మేనేజర్ హెప్సీభ, విద్యాశాఖ నుండి సీఎంఓ శ్రీనివాసరావు,టిబి కో ఆర్డినేటర్ రవి,డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ అమృత రాజేందర్,డి హెచ్ ఈ ఘన్ పూర్ వెంకటేశ్వర్లు,ప్రోగ్రాం ఆఫీసర్ లు,సిడిపిఓ లు,ఆర్ బి ఎస్ కె వైద్యులు,అంగన్వాడీ సూపర్వైజర్ లు, ఆశా , సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతు అనుకుంటే ప్రభుత్వాలను గద్దె నెక్కించగలరు గద్దె దించగలరు

**స్వామినాథన్ సిఫార్సుల ప్రకారం మద్దతు ధర ఇవ్వాలి**

**జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్లర్ అల్దాస్ జానయ్య**

**రెండవ రోజు కొనసాగిన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మూడవ మహాసభలు**






అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

రైతు అనుకుంటే ప్రభుత్వాలను గద్దె నెక్కించగలరు,గద్దె దించగలరని, స్వామినాథన్ సిఫార్సుల ప్రకారం మద్దతు ధర ఇవ్వాలని జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ అల్దాస్ జానయ్య అన్నారు. రెండవ రోజు బుధవారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మూడవ మహాసభలు నిజామాబాద్ లోని బి ఎల్ ఎన్ గార్డెన్ లో ప్రారంభం కాగా ఉదయం మాజీ శాసనసభ్యులు ఉజ్జయిని యాదగిరిరావు జెండా ఆవిష్కరణ చేశారు. అమరుల వీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మహా సభలను ఉద్దేశించి జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ అల్దాస్ జానయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామ స్థాయిలో రైతు బాగుంటే,రైతు అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. వ్యవసాయ రంగం అభివృద్ధి అనేది కేంద్ర రాష్ట్రాల ఉమ్మడి బాధ్యత అన్నారు. మద్దతు ధర కు చట్టబద్ధత కల్పించాలని కోరారు. నేను ఒక రైతు బిడ్డనే రైతు కష్టాలు కళ్ళారా చూశానని,వ్యవసాయం పై మూడు దశాబ్దాలకు పైగా అధ్యయనం చేస్తూ వివిధ మాధ్యమాల ద్వారా ప్రభుత్వాలకు పాలకులకు సలహాలు,సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రంలో వరి ఉత్పత్తులు పెరిగాయని, అందుకు మనం గర్వపడాల్సిన అవసరం ఉందని. మరో విధంగా బాధపడాల్సిన అవసరం కూడా ఉందని. వరితోపాటు మిగతా ఉత్పత్తులు కూడా పెంచుకోవలసిన అవసరం ఉందన్నారు.వ్యవసాయ ఉత్పత్తుల లాభాలు రైతులకు అందిస్తున్నాయా లేదన్నది మొదటి ప్రశ్న అని,కష్టపడి పండించిన తర్వాత ఉత్పత్తులను ఎక్కడ అమ్ముకోవాలి? ఏ ధరకు అమ్ముకోవాలి అనేది ప్రశ్నార్థకం అయ్యిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని గత ఐదు సంవత్సరాల క్రితం మూడు చట్టాలు కేంద్ర ప్రభుత్వం తీసుకురావడం జరిగిందని. కానీ మూడు చట్టాలలో కొన్నింటిని కార్పొరేట్ శక్తులకు లాభం చేకూరేలా ఉన్నాయన్నారు. చట్టాలు అధికారికంగా ప్రైవేట్ వ్యక్తులకు లైసెన్స్ ఇచ్చే విధంగా ఉన్నాయని, ఇది బాధ్యతారహితము అన్నారు. రైతులంటేనే ప్రభుత్వాలను గద్దె నెక్కించగలవు,ప్రభుత్వాలను గద్దె దింపగలవని రాజకీయ పార్టీలు మరిచిపోకూడదన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతుకు మేలు జరిగే విధానాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అఖిల భారత రైతు సంఘం ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం రైతులు పండించే పంటలు,వ్యవసాయ ఉత్పత్తులు కొనుగోలు చేసి వాటిని ప్రాసెస్ చేస్తే కోట్ల రూపాయలు లాభం వస్తుందని అలాంటిది మోడీ కార్పొరేట్ కంపెనీలకు దారదత్తం చేస్తున్నాడని దుయ్యబట్టారు. రానురాను రైతుల భూములు పూర్తిగా లాక్కొని తామే పంట పండించుకుటామని చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత భూ భారతి చట్టం చేశారని కానీ ఇంతవరకు చట్టానికి విధి విధానాలు లేవని,ధరణిలో 21 సెక్షన్లు ఉంటే భూభారతిలో 23 సెక్షన్లు చేశారని అన్నారు. ప్రతి ఒక్కరూ చట్టాలను అధ్యయనం చేయాలని అదేవిధంగా ధనికులు భూస్వాములు పాలకవర్గాల గురించి అధ్యయనం చేయాలని దీనితో చట్టాలలో ఉన్న లొసుగులు తెలుస్తాయన్నారు. రైతులు సంఘటితమైతే తప్ప రైతు లాభపడి అవకాశం లేదని,రైతు రాజు కావాలంటే రైతు ధరను నిర్ణయించుకునే స్థాయికి చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వావర్ణ సందేశం సిపిఐ జిల్లా కార్యదర్శి సుధాకర్,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఓమయ్య,ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రఘురాం ఈ రైతు సంఘం మహాసభకు సందేశం ఇచ్చారు. ఈ మహా సభ సమావేశంలో తీర్మానాల కమిటీలో వార్ల వెంకటయ్య,కే. గోవింద్,కంబాల శ్రీనివాస్,కొల్లూరి రాజయ్య,ప్రభు లింగం,రామచంద్రం,మీడియా కమిటీ సభ్యులుగా దేవి దాస్, సారంగపాణి, బొల్లు ప్రసాద్ రాజేష్,దొండపాటి రమేష్ లు పాల్గొన్నారు.

# ఆన్లైన్ టెండర్ విధానాన్ని రద్దు చేసి సెల్ఫ్ హెల్ప్ గ్రూప్‌లకే ఇవ్వాలి

## బిఎల్ టీయూ జిల్లా ప్రధాన మేకల రాజేందర్





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

మున్సిపల్ కార్పొరేషన్ లో కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేసి సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ ల ద్వారా పనులు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ రెండవ రోజు బుధవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ బీఎల్ టియూ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ బీఎల్ టియూ జిల్లా ప్రధాన మేకల రాజేందర్ మాట్లాడుతూ 28న జరిగే ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఆన్ లైన్ టెండర్లు రద్దు చేసి సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ ల ద్వారా పనులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఖమ్మం,వరంగల్ తరహాలో నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లోకాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేసి సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ ల ద్వారా పనులు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ మార్చ్ 25 నుండి 28 వరకు నిరసన కార్యక్రమాల్లో భాగంగా ఈరోజు జరిగిన నిరసన లో ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో 12 సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ లు పని చేస్తున్నాయాయని వాటి వల్ల కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ ఎలాంటి సమస్యలు లేకుండా కార్మికుల ఖాతాల్లో జమ అవుతుందన్నారు. అదేవిధంగా సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ ల ద్వారా నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కు సంవత్సరానికి 15 లక్షల రూపాయలు ఆదాయం పొదుపు అవుతుందన్నారు. హైదరాబాద్ కాంట్రాక్టర్ల వల్ల మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ డబ్బులు ఒక కోటి యాభై లక్షల రూపాయలు హైదరాబాద్ పిఎఫ్ ఆఫీస్ లో పెండింగ్ లో ఉన్నాయని గత నాలుగు సంవత్సరాలుగా బిఎల్ టీయూ ఆధ్వర్యంలో అనేక సార్లు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించిన ఇటు నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అటు హైదరాబాద్ కాంట్రాక్టర్లు పట్టించుకోవడంలేదని మేకల రాజేందర్ తెలిపారు.కేవలం ఆన్లైన్లో టెండర్ ప్రక్రియ ద్వారా కాంట్రాక్ట్ దక్కించుకుంటున్న హైదరాబాద్ కాంట్రాక్టర్లు నెలకు 2లక్షల యాభై వేల కమిషన్ పొందుతున్నారని దండి వెంకట్ తెలిపారు. ఖమ్మం వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ల తరహాలో కార్మికులతో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ లకే పారిశుద్ధ్యం,వాటర్ సెక్షన్ తదితర పనులు నిర్వహించాలని నాలుగు సంవత్సరాలుగా బిఎల్ టీయూ ఆధ్వర్యంలో అనేక సార్లు ఆందోళన నిర్వహించినా మున్సిపల్ కార్పొరేషన్ మాత్రం కార్మికులకు ఒక కోటి యాభై లక్షల రూపాయల పిఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ డబ్బులు పెండింగ్ పెట్టిన వారికి ముఖ్యంగా కోట్లాది రూపాయల టర్నోవర్ ఉన్న హైదరాబాద్ కాంట్రాక్టర్లకు సంవత్సరానికి 30 లక్షల రూపాయలు కమిషన్ ఇచ్చి ఆన్లైన్ టెండర్ లో పనులు అప్పగించడం లో ఆంతర్యం ఏమిటని దండి వెంకట్ ప్రశ్నించారు. 28న జరిగే ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఆన్లైన్ విధానాన్ని రద్దు చేసి సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ ల ద్వారా పనులు నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్.మురళి, కొమ్ము రాహుల్,డ్రైవర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం. ఎల్లయ్య,నవీన్, సాయిలు,మోహన్ గౌడ్,మోహన్ లతోపాటు కార్మికులు పాల్గొన్నారు.

# బిచ్కుంద మండలం మున్నూరు కాపు కార్యవర్గ సమావేశం

## రాబోయే ఎన్నికల్లో మున్నూరు కాపులు సత్తాచాటాలి-జిల్లా అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్





**అక్షర విజేత బిచ్కుంద**

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల మున్నూరు కాపు కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు దర్పల్ సంతోష్ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు, ఆకుల శ్రీనివాస్ పటేల్, ప్రధాన కార్యదర్శి పెట్టిగాడి అంజయ్య, మాజీ అధ్యక్షులు మామిండ్ల అంజయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్, గంగాధర్ హాజరైనారు. మండల కుల బాంధవులు అన్ని గ్రామాలు పర్యటన చేసి మున్నూరు కాపు అందరిని ఏకం చేయవలెనని సూచించారు. ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ పదవ తరగతి, ఇంటర్ పరీక్షలు రాసిన విద్యార్థులకు క్యారియర్ గైడెన్స్ ఇవ్వవలెనని, భవిష్యత్తు సూచనలు చేయాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో మున్నూరు కాపు సత్తా చాటాలని, ప్రతి గ్రామంలో జెండా ఎగరవేయాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ అధ్యక్షులను ప్రకటించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల మున్నూరు కాపు యూత్ అధ్యక్షులు శెట్పల్లి విష్ణు, రైతు అధ్యక్షులు దర్పల్ అశోక్, ఉపాధ్యక్షులు విష్ణు, టౌన్ అధ్యక్షులు సాయిని అశోక్, గౌరవ అధ్యక్షులు నాల్చర్ రాజు, సోపాన్, దర్పల్ గంగాధర్, గడ్డం అరవింద్ సార్, హాజీ బాల్రాజ్, పుల్లెన్ విట్టల్, సాయిని బస్వరాజ్, బాలకృష్ణ మున్నూరు కాపు పెద్దలు ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరికీ సమానమే

## బోధన్ మండలం భవానిపేటలో అగ్రకులాలు అంబేద్కర్ విగ్రహాన్ని ఆపడానికి ఖండిస్తున్నాం.. సామాజిక కార్యకర్త, దళిత నాయకుడు బంగారు సాయిలు




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

అంబేద్కర్ అందరికీ సమానమేనని సామాజిక కార్యకర్త, దళిత నాయకుడు బంగారు సాయిలు అన్నారు. బుధవారం నగరంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బోధన్ మండలంలోని భవానీపేట గ్రామంలో 2015 సంవత్సరంలోనే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు కృషి చేశామని దీనికి సర్పంచ్, వి డి సి సభ్యులు ఆధ్వర్యంలో తీర్మానం కూడా చేశామని ఆయన వెల్లడించారు. అయితే ప్రస్తుతం దీనిని అగ్రవర్ణాలకు చెందిన కమ్మ కులస్తులు కొందరు హై కోర్ట్ ద్వారా స్టే తీసుకువచ్చి అడ్డుపడుతున్నారని ఆరోపించారు. అంబేద్కర్ అందరివాడు అని దీనికి అందరి మద్దతు ఇవ్వాలని తెలిపారు. ఈ మేరకు సీపీకి విన్నవించామని తెలిపారు. ఆయన స్పందించి గ్రామానికి వచ్చి పరిశీలించి ఏర్పాటు చేసేలా కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అభ్యుదయ సోషల్ వర్కర్స్ నాయకులు భవానిపేట మాజీ సర్పంచ్ లాలయ్య, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు సక్కి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# టీజీవో సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో ఇఫ్తార్ విందు





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని తెలంగాణ గజిటెడ్ అధికారుల సంఘం నిజామాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) లో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ముస్లిం ఉద్యోగులు, టీజీవో ప్రతినిధులతో కలిసి ఇఫ్తార్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎంతో పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు నియమనిష్టలతో ఉపవాస దీక్షలు, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారని అన్నారు. వారి ప్రార్థనలు ఫలించి నిజామాబాద్ జిల్లా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. గజిటెడ్ అధికారుల సంఘం ఏ కార్యక్రమం చేపట్టినా ఎంతో ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తుందని, ఇతరులకు మార్గదర్శకంగా నిలుస్తారని అభినందించారు. ముందు ముందు ఇదే తరహా స్ఫూర్తిని కనబరచాలని సూచించారు. టీజీవో సంఘం జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్ మాట్లాడుతూ, అన్ని మతాలకు సమ ప్రాధాన్యతను ఇస్తూ తమ సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. అందులో భాగంగానే రంజాన్ సందర్భంగా ముస్లిం ఉద్యోగుల కోసం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశామని అన్నారు. కాగా, రంజాన్ మాసం పవిత్రత' ప్రాశస్త్యం గురించి ముస్లిం మత పెద్ద మౌలానా హాఫిజ్ మొహమ్మద్ అబ్దుల్ ఖదీర్ తెలియజేశారు. ఇఫ్తార్ విందులో టీజీవో ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అమృత్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్, లేబర్ ఆఫీసర్ యోహన్, డిసిఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల చోరిలకు పాల్పడుతున్న ఒకరి అరెస్టు

## మూడు ద్వి చక్రవాహనాలు స్వాధీనం



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

చోరీలకు పాల్పడుతున్న ఒకరిని ఐదో టౌన్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు నార్త్ రూరల్ సర్కిల్ ఇన్స్ పెక్టర్ బి.శ్రీనివాస్ తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. నందిపేట్ మండలంలోని కసాబ్ గల్లీకి చెందిన షేక్ అహ్మద్ మేస్త్రీ పని చేసుకుంటూ జీవిస్తున్నాడు. గతం లో అతను కొంతకాలం స్త్రీల గాజులను చుట్టుప్రక్కల ఏరియా లలో అమ్ముతు జీవించేవాడు. ఆ పని చేయగా వచ్చిన డబ్బులు అతని కుటుంబ అవసరాలకు,జల్సా లకు సరిపోకపోవడం వలన అతను మోటార్ సైకిల్ లను దొంగతనం చేసి వాటిని మహారాష్ట్రలో, చుట్టుప్రక్కల ఏరియాలలో అమ్మి వేసి అలా అమ్మిగా వచ్చిన డబ్బులను అతని జల్సాలకు వాడుకోవాలని అనుకున్నాడు. అదేక్రమంలో వాహనాలను దొంగిలించి వచ్చిన డబ్బుతో జల్సాలు చేసేవాడు. ఈ క్రమంలో నాగారంలోని బ్రాహ్మిన్ కాలనీకి చెందిన లాడేవాడ్ లక్ష్మీకాంత్ ఈనెల 25న తన ఆటో ఎవరో దొంగిలించారని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. దర్యాప్తులో భాగంగా సీసీ టీవీలను పరిశీలించగా నిందితుడిని గుర్తించారు. నిందితుడిని నగరంలోని న్యాల్ కల్ ఎక్స్ రోడ్డులోని రేడియో స్టేషన్ వద్ద ఐదో టౌన్ ఎస్ఐ ఎం.గంగాధర్ అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి మూడు ద్వి చక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు చేధించిన ఐదో టౌన్ ఎస్ఐ ఎం. గంగాధర్,సిబ్బందిని నార్త్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.శ్రీనివాస్ అబినందిచారు.

# కోటగుళ్లలో బిజెపి నేతల పూజలు గోశాలకు దానా బస్తాల వితరణ



**అక్షర విజేత, గణపురం:**

గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో బుధవారం బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడు నూతల నిశిధర్ రెడ్డి, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేశారు. ఈకార్యక్రమంలోగణపురం బిజెపి మండల శాఖ అధ్యక్షులు ఊర నవీన్ రావు,బీజేవైఎం కళాశాలల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్,బిజెపి దళిత మోర్చా రాష్ట్ర నాయకులు దుప్పటి భద్రయ్య, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గాలి, బిజెపి సీనియర్ నాయకులు సోమ దామోదర్ మండల నాయకులు బుక్యా హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.



# చిల్డ్రన్ పార్కులో ఆనందోత్సవంతో పిల్లల ఆటలు

## పోలీసు అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన పిల్లల తల్లిదండ్రులు



**అక్షర విజేత బిచ్కుంద**

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని రక్షక భట నిలయంలో ఏర్పాటు చేసిన చిల్డ్రన్ పార్కులో పిల్లలు ఆనందోత్సాహంతో ఆటలు ఆడుతున్నారు. పచ్చని చెట్ల మధ్యలో, ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలు ఆటలు ఆడుతూ ఎండ నుండి సేద తీరుతున్నారు. రోజు వందల సంఖ్యలో పిల్లలు వచ్చి పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో గల చిల్డ్రన్ పార్క్ లో ఆటలు ఆడుకుంటున్నారు. ఈ ఆటలతో వారి ఆనందానికి అవధుల్లేవు. ఉదయం నుండి రాత్రి వరకు పిల్లలు ఆనందంతో ఆటలాడుతున్నారు. దీంతో పిల్లల తల్లిదండ్రులు చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రకు, బిచ్కుంద సీఐ జగడం నరేష్, ఎస్సై మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# పేద ఆర్యవైశ్యులు రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాటికొండ లక్ష్మణ్ గుప్తా



**అక్షర విజేత గరిడేపల్లి**

పేద ఆర్యవైశ్యులు రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి కావాలని ఆర్యవైశ్య సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు తాటికొండ లక్ష్మణ్ గుప్తా కోరారు. మండల కేంద్రమైన గరిడేపల్లి లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం కింద నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు ఈడబ్ల్యూఎస్ కోటాలో కొన్ని యూనిట్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. అగ్రకులాల్లోని పేదలకు కూడా రాజీవ్ యువ వికాసం పథకం వర్తింపజేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. అర్హులైన పేద ఆర్యవైశ్యులకు ఈ పథకం ద్వారా 5 లక్షల రూపాయల వరకు సబ్సిడీతో బ్యాంకులో రుణాలు పొందవచ్చు అన్నారు. ఈ పథకానికి మార్చి 17 చివరి తేదీ కావడంతో పేద ఆర్యవైశ్యులు ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ తో మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ ప్రాంతంలోని ఆర్థికంగా వెనుకబడ్డ ఆర్యవైశ్యులు ఈ పథకాన్ని వినియోగించుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు. ఆర్యవైశ్య అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ, ఈడబ్ల్యూఎస్ కోటాలో ప్రత్యేక నిధుల కేటాయింపుకు కృషి చేసిన ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పేద ప్రజలకు హెల్త్ క్యాంప్‌లు నిర్వహించాలి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

ఎండ తీవ్రత పెరగడం వల్ల పేద ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని వారికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ లు ఏర్పాటు చేయాలని ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం డీఎంహెచ్ వో కార్యాలయ పరిపాలనాధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత మాట్లాడుతూ నిజామాబాద్ నగర శివారులోని దొడ్డి కొమురయ్య నగర్, 80 క్వార్టర్స్, అంబేద్కర్ కాలనీ, బహుజన కాలనీ లాంటి వార్డులలో పేద ప్రజలు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని వారి కోసం హెల్త్ క్యాంప్ లు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు అనిత, జిల్లా కమిటీ సభ్యులు వనజ, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలకు యాంటీ నార్కోటిక్ బ్యూరో డిఎస్పి రాక

**విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి-నార్కెటిక్ డీఎస్పీ సోమనాథం**




**అక్షర విజేత బిచ్కుంద**

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నందు ఈరోజు యాంటీ నార్కెటిక్ బ్యూరో ఉమ్మడి నిజామాబాద్ డిఎస్పి ఎం.సోమనాథం కళాశాలను సందర్శించి డ్రగ్స్ రహిత సమాజమే తెలంగాణ ధ్యేయం అను గోడపత్రులను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మత్తుపదార్థాల ఉచ్చులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. స్టెరాయిడ్స్ మరియు మద్యం, ధూమపానం లాంటి వ్యసనాలకు యువత బానిసకావద్దని కళాశాల ప్రిన్సిపల్ కె .అశోక్ అన్నారు. ఈ కార్యక్రమంలో యాంటీ నార్కోటిక్ బ్యూరో సిఐ పూర్ణేశ్వర్, అధ్యాపకులు రఘునాథ్, సంజీవరెడ్డి మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంకన్ డ్రైవ్ కేసులో పలువురికి జైలు శిక్ష



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

నిజామాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో మద్యం తాగి వాహనాలు నడిపిన పలువురికి సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి జరిమానా, జైలు శిక్ష విధించారు. మద్యం తాగి వాహనాలు నడిపిన 17 మందికి ట్రాఫిక్ ఏసీపీ టి.నారాయణ ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి.ప్రసాద్ బుధవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట వారిని హాజరుపర్చారు. న్యాయమూర్తి నూర్ జాన్ 10 మందికి రూ. 14 వేల జరిమానా,మరో ఏడుగురు వ్యక్తులకు జైలు శిక్ష విధించారు.

## నవోదయ విద్యాలయానికి ఎంపికైన విద్యార్థి..

**అక్షర విజేత, వేములవాడ / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**



వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన నగరం గాయత్రి నవోదయ ఫలితాల్లో సీటు సాధించి నవోదయ విద్యాలయానికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు తిరుమల జగన్నాథ చార్యులు తెలిపారు. బాలిక తండ్రి ఎల్ఐసి ఏజెంట్ గా పని చేస్తున్నాడని తెలిపారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల పర్యవేక్షణలో సన్నద్ధమై నవోదయలో సీటు సాధించడం పట్ల రూరల్ మండల విద్యాధికారి లోకిని కిషన్, పాఠశాల ఉపాధ్యాయులు రమాదేవి, సతీష్, కిరణ్, సరోజ, అరుణ, భవిత, చిన్నారిని అభినందించారు. గాయత్రి చదువులో మరింతగా రాణించి లక్ష్యాన్ని నెరవేర్చుకోవాలని వారు ఆకాంక్షించారు.

# మీ సామర్థ్యం మేరకు సాయిబాబ దత్తాత్రేయుడుగుడి నిర్మాణానికి విరాళాలు అందించండి.!

**శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు. పెద్ద గోనీ జిన్నారం శివకుమార్ గౌడ్!!**



**అక్షర విజేత ,శివంపేట.**

శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ షిరిడి సాయిబాబ ఆలయం మరియు దత్తాత్రేయుడు ఆలయం నిర్మాణం గూడూరు గ్రామంలో చేపట్టడం జరిగింది. అని గురు పీఠం వ్యవస్థాపకులు జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ తెలిపారు. దాదాపు ఇప్పటివరకు 80% నిర్మాణం పూర్తయినది. ఈ ఆలయాలు గురువు ప్రాధాన్యత ప్రార్థన ఆధ్యాత్మిక వృద్ధి సమాజ సమావేశాలకు పవిత్ర స్థలాలుగా ఉపకరిస్తాయి అని గురు పీఠం వ్యవస్థాపకులు జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ అన్నారు. మీ సామర్థ్యం మేరకు విరాళాలు భక్తులు అందించాలని విజ్ఞప్తి చేశారు. గొప్ప సత్కారంలో భాగం పంచుకోవాలని మేము మిమ్మల్ని అభ్యర్థిస్తున్నామని అన్నారు. విరాళం ఇచ్చిన భక్తులకు దత్తాత్రేయుడు మరియు సాయిబాబా ఆశీర్వాదం ఉంటుందని అన్నారు. గురు పీఠం దేవాలయమునకు మరియు దత్తాత్రేయుడి దేవాలయమునకు సూచనలు సలహాలు భక్తులు కింద ఇవ్వబడిన లింకు ద్వారా మీమద్దతు ఇవ్వవచ్చు

నిర్మాణానికిగురు పీఠం ప్రకటన

ఓం శ్రీ సాయి రామ్ గురు దేవ దత్తదత్త స్వరూపులు శ్రీ శ్రీ శ్రీ విశ్వయోగి విశ్వంజి మహారాజ్ విశ్వ గురుపీఠం, విశ్వనగరం గుంటూరు వారి దివ్య అశీస్సులతో ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా గురువు ప్రాధాన్యతను విశదీకరించే గురుపరంపర కలియుగ దత్తాత్రేయ అవతారుల అద్భుత అద్వితీయ



శాస్త్రోక్త దేవాలయం.ఆది వృక్షాల సహిత పంచవటి. షిరిడి సాయినాథ మందిరం.మెదక్ జిల్లా శివంపేట మండలం, గూడూరు గ్రామంలో %ళి%బ్రహ్మ భూమిపై నాటిన అధి వృక్షాలు%రి% అని పిలువబడే పంచవటి చెట్లతో సహా శ్రీ దత్తాత్రేయ పంచాయతనమ్ మరియు శ్రీ షిరిడి సాయి ఆలయాల నిర్మాణాన్ని చేపడుతున్నాము. ఈ గురుదేవుల ఆరాదన వల్ల సర్వ అరిష్టాలు తొలిగి సర్వ శుభాలు కలుగుతాయి. ఈ దైవిక ప్రాజెక్టును ఫలవంతం చేయడానికి, మేము మీ ఉదారమైన మద్దతు మరియు సహకారాలను వినయంగా కోరుతున్నాము. మీ విరాళాలు ఈ ఆలయాలను నిర్మించడంలో మరియు నిర్వహించడంలో సహాయపడతాయి, భక్తులు తమ ప్రార్థనలు చేయడానికి మరియు ఆశీర్వాదాలు పొందడానికి ప్రశాంతమైన జీవణం ఉండేలా మీ పేరున మీ గోత్ర నామాలతో నిత్య ఆరాదన చేయడానికి, విగ్రహ ప్రతిష్ట సమయంలో మీ పేరు ప్రకటించుటకు మీ సామర్థ్యం మేరకు విరాళాలు అందించాలని మరియు ఈ గొప్ప సత్కార్యం లో భాగం పంచుకోవాలని మేము మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాము. ఆ దత్తాత్రేయుడు మరియు షిరిడి సాయి బాబా మీ దయ మరియు దాతృత్వానికి మిమ్మల్ని సమృద్ధిగా ఆశీర్వదించుగాక అని అన్నారు.

క్రింద ఇవ్వబడిన లింక్ ద్వారా మీరు మాకు మద్దతు ఇవ్వవచ్చు. యూపీఐ మరియు బ్యాంకు వివరాలు ఖాతా పేరు శ్రీ గురు పీఠం, బ్యాంకు పేరు ఇండియన్ బ్యాంక్, ఖాతా నెంబర్, 7641774226. ఐఎఫ్ ఎస్ సి : ఐడిఐబి 000 ఎస్ ఓ 63. ఎవరైనా భక్తులు విరాళం అందించిన తర్వాత స్క్రీన్ షాట్ ను పంపించాలని గురి పీఠం వ్యవస్థాపకులు జిన్నార పెద్దగోని శివకుమార్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

# క్రీడలతోనే శారీరక, మానసిక ఉల్లాసం లభిస్తుంది

**విధి నిర్వహణలో నిత్యం బిజీగా ఉండే పోలీసులు క్రీడలపై దృష్టి సారించాలి**
**పోలీస్ అధికారులకు, సిబ్బందికి వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి సూచన**

**అక్షర విజేత, వేములవాడ / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

క్రీడలతోనే శారీరక, మానసిక ఉల్లాసం లభిస్తుందని వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి అన్నారు. విధి నిర్వహణలో భాగంగా ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండే పోలీసులపై తీవ్ర ఒత్తిడి ఉంటుందని, ఈ ఒత్తిడిని జయించేందుకు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని వేములవాడ సబ్ డివిజన్ ఏ.ఎస్పీ శేషాద్రిని రెడ్డి సూచించారు. పోలీసు అధికారులు, సిబ్బందిలో ఒత్తిడిని తగ్గించి వారు శారీరక, మానసిక దృఢత్వం పెంపొందించాలనే లక్ష్యంతో వేములవాడ పట్టణంలోని సబ్ డివిజన్ కార్యాలయంలో



ఏ.ఎస్పీ ఆధ్వర్యంలో ప్రత్యేక షటిల్ కోర్టు ఏర్పాటు చేశారు. ఈ కోర్టును బుధవారం రాత్రి సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల సీఐ లు, ఎస్ఐ లతో కలిసి ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి ప్రారంభించారు. అనంతరం వారు కాసేపు షటిల్ ఆడుతూ అధికారుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ 24/7 విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ అధికారులకు కాస్త ఉపశమనం కలిగించడంతో పాటు అధికారుల మధ్య స్నేహపూర్వక వాతావరణం నెలకొల్పాలనే ప్రధాన ఉద్దేశంతో ఈ కోర్టును ఏర్పాటు చేయడం జరిగిందని, సబ్ డివిజన్ పరిధిలోని అధికారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని మానసిక ప్రశాంతతను పొందాలని సూచించారు. అనంతరం పలువురు పోలీస్ అధికారులు మాట్లాడుతూ తమ ఆరోగ్య పరిస్థితులు, శారీరక, మానసిక దృక్పథాన్ని దృష్టిలో ఉంచుకొని షటిల్ కోర్టు ఏర్పాటుకు కృషిచేసిన ఏ.ఎస్పీ శేషాద్రిని రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ పరిధిలోని సీఐ లు వీరప్రసాద్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఎస్ఐ లు మారుతి, రమేష్, అంజయ్య, అశోక్, పృధ్వీధర్ గౌడ్, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజన్నను దర్శించుకున్న బీసీ కమిషన్ చైర్మన్,సభ్యులు





**అక్షర విజేత, వేములవాడ / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జీ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, రంగు బాలలక్ష్మి బుధవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్, సభ్యులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలుకగా, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చైర్మన్, సభ్యులకు ఆలయ అర్చకులు ఆశీర్వచనం ఇవ్వగా ఈఓ వినోద్ రెడ్డి లడ్డు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి రాజ మనోహర్ రావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందించడమే లక్ష్యం

## బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్...
## వేములవాడ, సిరిసిల్లలోని పలు కాలనీలలో
## బీసీ కమిషన్ చైర్మన్, సభ్యుల పర్యటన...





**అక్షర విజేత, వేములవాడ / సిరిసిల్ల ప్రతినిధి :**

బీసీ రిజర్వేషన్ ఫలాలు బిసి కులంలోని అందరికీ అందించడమే తమ లక్ష్యమని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ స్పష్టం చేశారు. పిచ్చగుంట్ల, బుడబుక్కల, దొమ్మరి, తమ్మలి తదితర కులాల స్థితిగతులను తెలుసుకునేందుకు బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులు జిల్లా పర్యటనకు విచ్చేసి, ముందుగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వేములవాడ మహాలక్ష్మి వీధిలోని దొమ్మరి వారు, న్యూ అర్బన్ కాలనీలోని పిచ్చ గూంట్ల వారు, సిరిసిల్ల మార్కెట్ యార్డ్ సనీయంలోని ఇందిరా నగర్ లోని పిచ్చగూంట్ల వారు, గీతానగర్ సమీపంలోని దొమ్మరి వారితో సమావేశమయ్యారు.

### తమ్మల పేరిట కులం సర్టిఫికెట్ ఇవ్వాలి..

వేములవాడలో ఉదయం తమ్మల కులం బాద్యులతో బీసీ కమిషన్ బాధ్యులు మాట్లాడారు. తమ్మల కులానికి శూద్ర, నాన్ బ్రాహ్మణ్ పేరిట కులం సర్టిఫికెట్ ఇవ్వడంతో ఆలయాల్లో అర్చక, ఇతర ఉద్యోగాలుపొందడంలో ఇబ్బంది పడుతున్నామని కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. తమకు తమ్మల పేరిట కులం సర్టిఫికెట్ ఇవ్వాలని కోరారు. తమ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

### దొమ్మరి కులం పేరు మార్చాలి..

కులం సర్టిఫికెట్ లో తమ కులం పేరును గాడే వంశీయులుగా మార్చాలని దొమ్మరి కులం బాద్యులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వేములవాడ, సిరిసిల్లలోని వారి ఇండ్లు, ఆర్థిక, విద్యా స్థితిగతులను కమిషన్ చైర్మన్, సభ్యులు తిరిగి పరిశీలించారు. వారి ఉపాధి మార్గాలు, ఆదాయ స్థితి, విద్యా స్థితి పై ఆరా తీశారు. కులం పేరు దొమ్మరి ఉండడంతో తాము సమాజంలో ఇబ్బంది పడుతున్నామని వివరించారు. విద్యాలయాలు, ప్రభుత్వ సంస్థల్లో అవమానానికి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా

కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ దొమ్మరి కులం పేరు సమస్యపై అధ్యయనం చేసేందుకు ఇక్కడికి వచ్చామని తెలిపారు.

### విద్యా స్థితి వివరాలపై ఆరా..

అనంతరం వేములవాడలోని న్యూ అర్బన్ కాలనీ, సిరిసిల్ల ఇందిరానగర్ లోని పిచ్చగూంట్ల (వంశరాజ్), పలువురు ఇండ్లలోకి వెళ్ళి పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో మాట్లాడారు. వారు చేస్తున్న పని, ఎన్ని కుటుంబాలు, ఎందరు ఉన్నారో ఆరా తీశారు. నెలకు ఎంత ఆదాయం వస్తుంది? విద్యా స్థితి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కులం పేరు పిచ్చగూంట్ల ఉండడంతో తాము సమాజంలో ఇబ్బంది పడుతున్నామని వివరించారు. విద్యాలయాలు, ప్రభుత్వ సంస్థల్లో అవమానానికి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ మీడియాతో మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ ఫలాలు కులంలోని అందరికీ అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అందించే బిల్లుకు శాసన సభలో ఆమోదింపజేసిందని తెలిపారు. కులం పేరిట ఇబ్బంది పడుతున్నవారు ఆత్మ న్యూనతా భావానికి గురికావద్దని పేర్కొన్నారు. పిల్లలను తప్పకుండా చదివించాలని, రిజర్వేషన్ ఫలాలు పొందాలని సూచించారు. ఆయా కులాల పేర్ల మార్పు అంశం వచ్చే నెలలో పరిష్కరిస్తామని తెలిపారు. బీసీ కులాల్లోని అందరికీ రాజ్యాంగ ఫలాలు అందించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని ఉమ్మడి జిల్లాల్లో పర్యటించామని గుర్తు చేశారు. త్వరలో మిగతా జిల్లాల్లో పర్యటించి, ఆయా బీసీ కులాల స్థితిగతులను నేరుగా తెలుసుకుంటామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టిందని వివరించారు. అర్హులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. బీసీ కులాల బాధ్యులు రాష్ట్ర ప్రభుత్వ పథకాలు వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. తమ సమస్యలు పరిష్కరించాలని పలు కులాల ప్రతినిధులు బీసీ కమిషన్ చైర్మన్ కు విన్నవించారు. రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తు చేసుకోవడంలో ఇబ్బందులు పరిష్కరించేందుకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో రాధా భాయ్, తహసీల్దార్లు విజయ్ ప్రకాష్ రావు, మహేష్ కుమార్, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, జిల్లా బీసీ సంక్షేమ అధికారి రాజ మనోహర్ రావు, వివిధ బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# చౌడలమ్మ జాతర మహోత్సవంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు



**అక్షర విజేత, కోనరావుపేట / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

వేములవాడ నియోజకవర్గంలోని కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో జరుగుతున్న "శ్రీ చౌడలమ్మ జాతర మహోత్సవం"లో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య, రాఘవ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బండ నర్సయ్య, నాయకులు కాశవేని మహేష్, సింగిల్ విండో వైస్ చైర్మన్ మహేష్, కచ్చకాయల మహేష్, వంగళ శ్రీనివాస్, ముత్త మహేష్, రాజయ్య, మల్లయ్య, ఎల్లయ్య, పర్శరాములు, రాజు, మాసం సుమన్, మంజుల, మహేష్, కట్ట ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ పట్టివేత



**అక్షర విజేత ఇల్లంతకుంట:**

మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామ శివారు లో అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను వెంకట్రావుపల్లి గ్రామ కెనాల్ సమీపంలో దగ్గర నుండి తరలిస్తున్న టిప్పర్ ను స్వాధీన పరచుకొని పోలీస్ స్టేషన్ కి తీసుకురావడం జరిగిందని ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. మాటేండ్ల గ్రామం, నారాయణరావుపేట మండలానికి చెందిన మల్కి నాగేష్ అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్ ను స్వాధీన పరచుకొని పోలీస్ స్టేషన్ కి తీసుకురావడం జరిగిందని తెలిపారు.అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వ్యక్తిని రిమాండ్ చెయ్యడం జరిగిందని తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పవని ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ హెచ్చరించాడు.

# ముగిసిన బార్ అసోసియేషన్ నామినేషన్ల పర్వం



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

నిజామాబాద్ బార్ అసోసియేషన్ 2025-26 వార్షిక సంవత్సరానికిగాను నామినేషన్లు బుధవారం ముగిసినట్లు ఎన్నికల అధికారులు జె.వెంకటేశ్వర్, ఆర్.ఎస్.ఎల్ గౌడ్ తెలిపారు. అధ్యక్ష పదవికి సీనియర్ న్యాయవాది మామిల్ల సాయరెడ్డి ఒకరు మాత్రమే నామినేషన్ పత్రాలను దాఖలు చేశారని తెలిపారు. ఉపాధ్యక్ష పదవికి వి.దిలీప్,రేంజర్ల,సురేష్,ప్రధాన కార్యదర్శికి మానిక్ రాజు,భాస్కర్ రెడ్డి,బాలరాజ్ నాయక్,సంయుక్త కార్యదర్శికి సత్యనారాయణ గౌడ్,ఝాన్సీరాణి,కోశాధికారిగా నారాయణ దాసు,క్రీడా,సాంస్కృతిక కార్యదర్శిగా మంజీత్ సింగ్,లైబ్రరీ కార్యదర్శిగా శ్రీమాన్,మహిళ ప్రతినిధిగా రమాదేవి నామినేషన్ల పత్రాలను దాఖలు చేశారని తెలిపారు. కార్యవర్గ సభ్యులుగా మద్దెపల్లి శంకర్,ఆయుబ్,భిక్షపతి,ముబీన్,అరేటి నారాయణ,ఇంతియాజ్,సుజిత్,వెంకటేశ్,ప్రవీణ,గణేశ్,అఖిల నామినేషన్ వేసినట్లు తెలిపారు. మార్చి 27న నామినేషన్ పత్రాలను పరిశీలన,28న ఉపసంహరణను అవకాశం కల్పించి,29న పోటీలో ఎవరెవరు ఉన్నారో ప్రకటించి,అవసరం మేరకు ఏప్రిల్ 11న ఎన్నికలు నిర్వహించి అదే రోజు సాయంత్రం ఫలితాలు ప్రకటిస్తామని పేర్కొన్నారు. నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి సింగిల్ నామినేషన్ మామిళ్ల సాయిరెడ్డి దాఖలు చేశారు. మరెవరూ నామినేషన్ దాఖలు చేయక పోవడంతో అధ్యక్ష పదవి ఎన్నిక లాంఛనం కానుంది. మిగిలిన కార్యవర్గంలో నామినేషన్ ల ఉప సంహరణ తరువాత ఎన్నికలు జరుగుతాయా.. ఏకగ్రీవం అవుతాయా తేలనుంది.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత




**అక్షర విజేత ఇల్లంతకుంట:**

మండలంలోని కందికట్కూరు గ్రామం లోని సబ్ స్టేషన్ కి చేరుకునే సరికి అక్కడ అక్రమంగా ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని బుధవారం రోజున పోలీస్ స్టేషన్ కు తరించినట్లు ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.కంది కట్కూర్ గ్రామానికి చెందిన దొమ్మటి అజయ్ అక్రమంగా ఇసుకను తరలించిన ట్రాక్టర్ను స్వాదిన పరుచుకొని రిమాండ్ చెయ్యడం జరిగిందని తెలిపారు.ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ హెచ్చరించాడు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్

## ఇఫ్తార్ విందులో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు
## మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

**అక్షరవిజేత,పాపన్నపేట**





మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు.మండల కేంద్రమైన పాపన్నపేటలోని మంజీరా గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు ఖర్జూర, పండ్లు తినిపించి ఉపవాస దీక్షలు విరమింప చేశారు. రంజాన్ మాసం ముస్లిం సోదరులకు చాలా అత్యంత పవిత్రమైన మాసం అన్నారు. కిసాన్ సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నేత పుల్లన్నగారి ప్రశాంత్ రెడ్డి, కొత్తపల్లి సొసైటీ చైర్మన్ త్యార్ల రమేష్ గుప్తా,జెడ్పిటిసి మాజీ సభ్యులు లింగన్నగారి మల్లప్ప, ఏడుపాయల మాజీ చైర్మన్ కె వెంకటేశ్వర రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు గౌస్ పాష, డిసిసి అధికార ప్రతినిధి శెట్టి శ్రీకాంత్ అప్ప, మాజీ ఎంపిటిసి ఆకుల శ్రీనివాస్, నిటలాక్షప్ప, లింగంపేట నరేందర్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ ఎండి ఖలీం, సీనియర్ నాయకులు ఎండి హఫీజ్, ఇబ్రహీం, చోటు, మైనార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు తమ్మాయిపల్లి గ్రామంలోని మల్లన్నస్వామి ఆలయంలో నిర్వహించిన కళ్యాణోత్సవంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు తదితర కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com






# OTT లోకి ఛోరీ 2

ఈ మధ్యకాలంలో హారర్ థ్రిల్లర్ నేపథ్యంలో వచ్చిన సినిమాలు ఎంతో ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా బ్లాక్ మ్యాజిక్ మీద వచ్చే కథల పై ప్రేక్షకులు మరింత ఆసక్తి చూపిస్తున్నారు. అందుకే OTT సంస్థలు కూడా అలాంటి కంటెంట్ ఉన్న సినిమా లు, సిరీస్ మీద ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. ఇందులో భాగంగా బాలీవుడ్ నటి నుస్రత్ భరూచా ప్రధాన పాత్రలో నటించిన హారర్ మూవీ 'ఛోరీ 2' రాబోతుంది. ఇక తాజాగా ఈ మూవీ అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా ఏప్రిల్ 11 నుంచి ప్రసారం కానుంది. దీంతో సామాజిక మాధ్యమాల వేదికగా టీజర్ ను విడుదల చేసింది చిత్రబృందం. మొదటి భాగం కంటే కూడా ఎంతో భయంకరంగా ఉంది. 'మరోసారి అదే స్థలం, అదే ప్రమాదం, అదే భయం' అనే మాటలతో మొదలై 'నీ కూతురు ఇప్పుడు నాది.. ఎప్పటికీ నాదే!..' అనే సంభాషణలతో సాగుతున్న ఈ టీజర్ సినీ ప్రియుల వెన్నులో వణుకు పుట్టిస్తుంది. ఇందులో దుష్ట శక్తుల నుంచి తన కూతురిని కాపాడుకునే తల్లి పాత్రలో మరోసారి కనిపించనుంది నుస్రత్. మరిక టీజరే ఇలా ఉంటే మొత్తం మూవీ ఎలా ఉంటుందో.

# తల్లైనా తరగని అందం

ప్రముఖ స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ ఒకప్పుడు తెలుగు వారి చందమామగా భారీ పాపులారిటీ సొంతం చేసుకుంది. ఆ తర్వాత టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో స్టార్ హీరోలు అందరితో జతకట్టిన ఈమె అటు రామ్ చరణ్ తో ఇటు చిరంజీవితో కూడా నటించి, తండ్రీ కొడుకులతో రొమాన్స్ చేసిన హీరోయిన్ గా రికార్డు సృష్టించింది. కెరియర్ పీక్స్ లో ఉండగానే తన చిన్ననాటి స్నేహితుడు గౌతమ్ ను వివాహం చేసుకొని ఇండస్ట్రీకి కాస్త దూరమైన ఈమె, ఆ తర్వాత వెంటనే పండంటి బాబుకు జన్మనిచ్చింది. ఇక పెళ్లయిన తర్వాత కూడా తరగని అందంతో మళ్లీ చందమామలా కనిపించి అబ్బురపరిస్తోంది కాజల్ అగర్వాల్. ఇక ఈ మధ్య నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ మళ్లీ అవకాశాలు అందుకునే ప్రయత్నం చేస్తున్న ఈమె.. తాజాగా గ్లామర్ ఫోటోలు షేర్ చేసి అలరించింది. పైన స్లీవ్ లెస్ టాప్ ధరించి, బాటమ్ ఫిష్ కట్ అవుట్ ఫిట్ తో ఆకట్టుకుంది. ప్రస్తుతం ఈ ఔట్ ఫిట్ లో కాజల్ అగర్వాల్ చాలా అందంగా కనిపిస్తోందని చెప్పవచ్చు.

# నాకు ఆరేళ్ల నుంచే ఆ జబ్బు ఉంది



ఒకప్పటి స్టార్ హీరోయిన్ సుహాసిని గురించి, ఆమె నటన గురించి ఎంత చెప్పిన తక్కువే అవుతుంది. 1980లో తమిళ చిత్రం 'నెంజతై కిల్లతే' తో సినీ రంగంలోకి అడుగుపెట్టిన ఆమె.. 90వ దశకంలో స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగి ఏకంగా.. నాలుగు భాషల్లో ఎన్నో విజయాలు అందుకుంది. దాదాపు అందరు హీరోలతో జత కట్టి తన కంటూ ఒక గ్రాఫ్ సంపాదించుకుంది. ఇక 1988లో ఆమె ప్రముఖ దర్శకుడు మణిరత్నంను వివాహం చేసుకున్న సుహాసిని, ప్రజంట్ భార్య, తల్లి, నటి, నిర్మాత, దర్శకురాలిగా ప్రేక్షకులని మెప్పిస్తూ ఉంది. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె ఆరెళ్ళ వయసు నుండి.. ఆ వ్యాధి తో బాధ పడుతున్నట్లు వెల్లడించి అందరికి పెద్ద షాక్ ఇచ్చింది. మనకు తెలిసి చాలా మంది సెలబ్రెటీలు ఏదో ఒక హెల్త్ ఇష్యూ తో సఫర్ అవుతూనే ఉంటారు.. అందులో కొంత మంది వారి వ్యాధి గురించి బయటకు చెప్పుకుంటారు. మరి కొందరు చెప్పుకోరు. సందర్భాలను బట్టి బయట పెడుతుంటారు. ఇందులో భాగంగా సుహాసిని కూడా ఓ ఇంటర్వ్యూలో తను ఎదురుకున్న హెల్త్ ఇష్యూ గురించి పంచుకుంది.. 'నాకు టీబీ సమస్య ఉంది. భయంతో ఎవరికి తెలియకుండా జాగ్రత్త పడ్డాను. ఆరు నెలల పాటు చికిత్స కూడా తీసుకున్నా. ఆరేళ్ల వయస్సు ఉన్నప్పుడే ఈ టీబీ ఉన్న విషయం బయటపడింది. కొన్నాళ్లకి అంతా సెట్ అయిన 36 ఏళ్ల వయసులో మళ్లీ టీబీ తిరగబడింది. ఈ కారణంగా ఒక్కసారిగా బరువు తగ్గిపోయా. అంతేకాదు దాని కారణంగా నాకు వినికిడి సమస్య కూడా మొదలయ్యింది. కానీ క్రమం తప్పకుండా చికిత్స తీసుకోవడంతో ఈ సమస్య తగ్గుముఖం పట్టింది' అని సుహాసిని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం సుహాసిని కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# అప్సరసలా శ్రీ లీలా..!

ప్రముఖ యంగ్ హీరోయిన్ శ్రీ లీల గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. ఒకప్పుడు వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరించిన ఈమె, ఇప్పుడు మళ్లీ అవకాశాల కోసం కాస్త ఎదురుచూస్తోందని చెప్పాలి. అంతేకాదు ఓకే ఏడాది దాదాపు 9 సినిమాలకు సైన్ చేసిన హీరోయిన్ గా రికార్డు కూడా సృష్టించింది శ్రీ లీల. ధమాకా సినిమాతో లైమ్ లైట్ లోకి వచ్చిన ఈమె మళ్లీ రవితేజ తో కలిసి జతకట్టింది.

త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అంతేకాదు పుష్ప 2 సినిమాలో స్పెషల్ సాంగ్స్ లో కూడా చేసి ఆకట్టుకుంది శ్రీ లీల. ఇప్పుడు నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈమె.. తాజాగా స్కై బ్లూ కలర్ చీర ధరించి అందాలతో అబ్బురపరిచింది. ఈమె లేత అందాల సోయగాన్ని చూసి దివి నుండి భువికి అప్సరస దిగి వచ్చిందా అంటూ నెటిజన్లు కూడా కవిత్వాలు వల్లించడం మొదలుపెట్టారు. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.





# ఐశ్వర్య మీనన్ ఘాటు షూట్

ప్రస్తుతం టాలీవుడ్‌లో ఎంతోమంది తమిళమ్మాయిలు హీరోయిన్స్‌గా వెలిగిపోతున్నారు. అందులో ఒకరు ఐశ్వర్య మీనన్. ఎన్నో తమిళ సినిమాల్లో హీరోయిన్‌గా నటించిన తర్వాత నిఖిల్ హీరోగా నటించిన 'స్పై'తో తెలుగులో అడుగుపెట్టింది ఐశ్వర్య. 'స్పై' మూవీ యావరేజ్‌గా ఉండడంతో తనకు తెలుగులో పెద్దగా అవకాశాలు రాలేదు. 'స్పై' తర్వాత కార్తికేయ హీరోగా తెరకెక్కిన 'భజే వాయు వేగం'లో కూడా హీరోయిన్‌గా కనిపించింది ఐశ్వర్య మీనన్. తను నటించిన రెండు తెలుగు సినిమాలు పెద్దగా హిట్ అవ్వకపోవడంతో సోషల్ మీడియాతోనే తెలుగు ప్రేక్షకులను అలరిస్తోంది.

printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com